



Truth of News

PRGI Reg No: APTEL/26/A4782

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



| శ్రీసత్యసాయి | సంపుటి: 03 | సంచిక : 47 | శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50 |
|---|---|---|---|---|---|

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


- రాహుల్ గాంధీ డిమాండ్
- మోదీ, అమిత్ షాలు 'ఓట్ల దొంగతనం' చేస్తున్నారని సంచలన ఆరోపణ
- సీఈసీ వెంటనే రాజీనామా చేసి, అప్రూవర్‌గా మారాలని డిమాండ్
- ఈసీలో అంతర్గత విభేదాల వార్తల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ

## జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి..
# తక్షణమే దిగిపోవాలి



**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఒక "దేశద్రోహి" అని, ఆయన దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

- మిగతా 2లో..

# దానం పిటిషన్ కొట్టివేత

- హైకోర్టు తీర్పులో జోక్యానికి సుప్రీం నిరాకరణ
- పార్టీ ఫిరాయింపుపై వాడీవేడిగా వాదనలు



**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

పార్టీ ఫిరాయింపుల్లో భాగంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా దానం నాగేందర్‌పై అనర్హత వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

- మిగతా 2లో..



## సీఈసీకి
# సీజేపీ అల్టిమేటం

- 48 గంటల్లో రాజీనామా చేయాలి ...
- లేకుంటే దేశవ్యాప్తంగా ఆందోళన
- జంతర్‌మంతర్-2.0' చేపడతామన్న సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రంకా

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ కుమార్‌కు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అల్టిమేటం జారీ చేసింది. 48 గంటల్లోగా రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. లేకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతా మని, ఢిల్లీలో 'జంతర్‌మంతర్-2.0' పేరుతో నిరవధిక నిరసనకు

- మిగతా 2లో..

# ఘోర బస్సు ప్రమాదం

- ప్రయివేట్ స్లీపర్ బస్సులో చెలరేగిన మంటలు
- 9 మంది సజీవదహనం.. మరికొందరికి గాయాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, యూపీ సీఎం యోగి దిగ్భ్రాంతి



**లక్నో- సూర్య వాస్తవం**

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రేటర్ నోయిడాలోని జేవార్ విమానాశ్రయం సమీపంలో యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై వెళ్తున్న ప్రయివేట్ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో తొమ్మిది మంది సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 50 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. మరోవైపు ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. బీహార్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న రాజ్ కల్పనా ట్రావెల్స్ బస్సు 50 మంది ప్రయాణికులతో ఢిల్లీ నుంచి మహోబా వెళ్తోంది. ఈ క్రమంలో ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్న సమయంలో గ్రేటర్ నోయిడాలోని జేవార్ విమానాశ్రయం సమీపంలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో పాటు దట్టమైన పొగ బస్సును కమ్మేసింది. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును వెంటనే ఎక్స్‌ప్రెస్‌వే పక్కకు ఆపడంతో కొందరు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మరికొందరు ప్రాణభయంతో బస్సు నుంచి బయటపడేందుకు కిటికీల నుంచి దూకారు. అయితే తొమ్మిది మంది ప్రయాణికులు మాత్రం బయటకు రాలేక మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి గాయాలయ్యాయి.

### దట్టమైన పొగతో ప్రయాణికుల ఆందోళన

బస్సులో మంటలు చెలరేగిన సమయంలో ఎక్కువ మంది ప్రయాణికులు

- మిగతా 2లో..



## నీట్ పీజీ పరీక్ష
# ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

దేశ వ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పీజీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను గురువారం మధ్యాహ్నం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బిఇఎంఎస్) విడుదల చేసింది. ఆగస్టు 30న నిర్వహించిన నీట్- పీజీ పరీక్షకు 2,63,544 మంది హాజరు కాగా.. సెప్టెంబర్ 5న జైపుర్‌లో నిర్వహించిన ఈ పరీక్షకు 2,416మంది అభ్యర్థులు హాజరైనట్లు బోర్డు తెలిపింది. అభ్యర్థుల అప్లికేషన్ సీక్వెన్స్ నంబర్, రోల్ నంబర్, సాధించిన స్కోరు, నీట్ పీజీ 2026 ర్యాంకులతో కూడిన ప్రత్యేక జాబితాతో పాటు కటాఫ్ స్కోరును కూడా విడుదల చేసింది.



## స్థానిక సంస్థల ఎన్నికలకు
# పార్టీ శ్రేణులు పూర్తిగా సిద్ధం కావాలి

- అభ్యర్థుల ఎంపికపై జగన్ కీలక సూచనలు
- ఎన్నికలపై పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని ఆదేశం


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# నవంబర్‌లో విశాఖ సదస్సు..

- దేశ, విదేశాల్లో ఏపీ ప్రభుత్వ రోడ్‌షోలు.. - సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం
- విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సు-2026పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సదస్సుకు ముందు 5 ప్రాంతాల్లో రీజనల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ఆదేశం
- ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ 30 నియోజకవర్గాల్లో పార్కులకు శంకుస్థాపన
- పాత ఎంవోయూలను వేగంగా కార్యరూపం దాల్చాలని అధికారులకు సీఎం నిర్దేశం
- సదస్సు ప్రచారానికి దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో భారీగా రోడ్‌షోల నిర్వహణ




**అమరావతి - సూర్య వాస్తవం**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహం నింపేలా విశాఖపట్నంలో నిర్వహించనున్న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని ఐదు కీలక ప్రాంతాల్లో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి, స్థానిక ప్రత్యేకతలకు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు.

### ఎంఎస్ఎంఈలకు పెద్దపీట.. వినూత్న కార్యక్రమాలు

ఈసారి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందులో భాగంగా, భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలోని 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో 'ఎంఎస్ఎంఈ షోకేస్' ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శించాలని, స్టార్టప్‌లకు పెట్టుబడులు సమకూర్చేందుకు 'షార్క్ ట్యాంక్' తరహా కార్యక్రమాన్ని

- మిగతా 2లో..




## రాష్ట్రంలో నేడు కూడా వర్షాలు..
# జలాశయాలు నింపండి

- సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- రాష్ట్రంలో నేడు కూడా వర్షాలు కొనసాగుతాయని అంచనాల నడుమ సీఎం చంద్రబాబు సమీక్ష
- భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలన్నీ నింపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- గోదావరి, కృష్ణా బేసిన్లలో పలుచోట్ల వరద హెచ్చరికలు జారీ చేసే అవకాశం
- ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచన
- వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, క్రీడలు, విద్యుత్ సరఫరాపైనా కీలక ఆదేశాలు జారీ

**అమరావతి - సూర్య వాస్తవం**

రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో కూడా పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష

- మిగతా 2లో..

# దానం పిటిషన్ కొట్టివేత

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పదో షెడ్యూల్‌ను హైకోర్టు చట్టపరంగా సరైన రీతిలో అర్థం చేసుకుని తీర్పు ఇచ్చిందని ధర్మాసనం పేర్కొంది. అందులో జోక్యం చేసుకునే కారణం కనిపించడం లేదని తెలిపింది. దానం నాగేందర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదిస్తూ.. పదో షెడ్యూల్‌లోని 2(1)(బి) కింద పార్టీ విప్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన సభ్యుడి చర్యను పార్టీ క్షమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడానికి సంబంధించిన 2(1)(ఎ) నిబంధనకు ఈ మినహాయింపు వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. దానం నాగేందర్ చర్యను బీఆర్ఎస్ క్షమించలేదని ఆ పార్టీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆయనపై అనర్హత పిటిషన్ దాఖలు చేసింది కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేనేనని వివరించారు. బీజేపీ ఎమ్మెల్యే తరపు న్యాయవాది సైతం హైకోర్టు తీర్పును సమర్థిస్తూ దానం పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు.

**'ఆయారాం.. గయారాం.. ఫిర్ ఆయారాం'**

పార్టీ ఫిరాయింపుల అంశంపై వాదనలు జరుగుతున్న సమయంలో దానం నాగేందర్ తరపు న్యాయవాది వాదనల నేపథ్యంలో ధర్మాసనం 'ఆయారాం.. గయారాం.. ఫిర్ ఆయారాం' అంటూ వ్యాఖ్యానించింది. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వెళ్లి, తిరిగి సొంత పార్టీలోకి వచ్చినట్లుగా దానం వ్యవహారాన్ని వివరిస్తున్నారా? అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా పార్టీ విప్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన అంశానికి సంబంధించిన 2(1)(బి) నిబంధనను, పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడానికి సంబంధించిన 2(1)(ఎ) నిబంధనతో కలిపి చూడలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునే కారణం లేదని పేర్కొంటూ దానం నాగేందర్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పు అమల్లోకి రానుంది. 2024 ఏప్రిల్ 23 నుంచి దానం నాగేందర్‌పై అనర్హత అమల్లోకి వస్తుందని హైకోర్టు గతంలో పేర్కొంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ అంశాన్ని ఆయన పార్టీ మారినట్టు పరిగణిస్తూ హైకోర్టు అనర్హతకు ప్రాతిపదికగా తీసుకుంది.

### రాష్ట్రంలో నేడు కూడా వర్షాలు..

# జలాశయాలు నింపండి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. అమరావతిలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రం నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష జరిపి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా నదులు, వాగులకు వస్తున్న వరద ప్రవాహాలను సమర్థంగా వినియోగించుకుని రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, నీటి వనరులను నింపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సాధారణ జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భూగర్భజలాలు కొంతమేర పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రకాశం బ్యారేజీతో పాటు మున్నేరు పరీవాహక ప్రాంతం నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. ఈ నీటిని ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో నిల్వ చేయాలని, అవసరమైతే మోటార్లు ఉపయోగించి లిఫ్ట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. గోదావరి ప్రవాహాలతో ఏలేరు రిజర్వాయర్‌లో 24 టీఎంసీల నీటిని నింపాలని, పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు నీటిని తరలించాలని దిశానిర్దేశం చేశారు. విశాఖ, అనకాపల్లి, శ్రీకాకుళం, మన్యం, కోనసీమ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ సహా 16 జిల్లాల్లో వర్ష ప్రభావం అధికంగా ఉందని అధికారులు తెలిపారు.

**ప్రధాన నదులకు వరద హెచ్చరికలు**

గోదావరి, కృష్ణా, నాగావళి, వంశధార బేసిన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుత వర్షాలకు గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, పంపా, మేఘాద్రిగడ్డ రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరనుందని అధికారులు అంచనా వేశారు. గొట్టా బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 25 ఉదయానికి, భద్రా చలం వద్ద సెప్టెంబర్ 26 మధ్యాహ్నానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవ కాశం ఉందని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 27 ఉదయం నాటికి మొదటి, సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయవచ్చని వివరించారు.

**ఎల్‌నినోపై వ్యూహం.. సాంకేతికత వినియోగం**

ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు భూసారాన్ని పెంచడం, ప్రకృతి వ్యవసాయం వంటి విధానాలను ప్రోత్సహించాలని చంద్రబాబు అన్నారు. దీనిని రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని ఆదేశించారు. అక్టోబరు 2న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేయనున్నామని, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చే కార్యక్రమం కూడా అదే రోజు ప్రారంభిస్తామని తెలిపారు. డేటా ఆధారిత పాలనలో భాగంగా అమెరికాలో ఉంటున్న పృథ్వీ అనే యువకుడు రూపొందించిన యాప్‌ను సీఎం పరిశీలించి, అతడిని అభినందించారు. ఈ సమీక్షలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యుత్ సరఫరా నాణ్యత పెంచాలని, ఇసుక సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు శాప్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. నియోజకవర్గాల్లో అధికారుల పనితీరు మెరుగుపరిచేందుకు నోడల్ అధికారులతో సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

### స్థానిక సంస్థల ఎన్నికలకు

# పార్టీ శ్రేణులు పూర్తిగా సిద్ధం కావాలి

**అమరావతి – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సమా యత్తం కావాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన రాబోయే ఎన్నికల కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నేతలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలైనంత త్వరగా ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఏకపక్షంగా కాకుండా పార్టీలోని ప్రతి ఒక్కరి అభిప్రాయాలను సేకరించి, పలు దఫాలుగా విస్తృత చర్చలు జరిపిన తర్వాతే తుది జాబితాను ఖరారు చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఎంపిక చేసే అభ్యర్థులు రాబోయే సాధారణ ఎన్నికలకు బలమైన పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రెండున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల ప్రజలకు జరుగుతున్న కష్టాలు, మోసాలను ప్రతి గడప వద్దకూ వెళ్లి వివరించాలని కేడర్‌కు సూచించారు. వైసీపీ హయాంలో అందించిన సంక్షే మాన్ని ప్రజలకు గుర్తు చేస్తూనే, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లా లని కోరారు. స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు ప్రభుత్వం అధికార బలంతో పాటు పోలీసు వ్యవస్థను ఉపయోగిస్తూ అనేక అడ్డదారులు తొక్కుతుందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎలాంటి కుట్రలు ఎదురైనా తట్టుకునేలా పార్టీ శ్రేణులు ముందస్తుగా సిద్ధంగా ఉం డాలని, రీజినల్ కో-ఆర్డినేటర్లు ప్రత్యామ్నాయ ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఘోర బస్సు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

గాఢ నిద్రలో ఉన్నట్టు ప్రమాదం నుంచి బయటపడిన ప్రయాణికులు తెలిపారు. మంటలు వ్యాపిస్తున్న విషయం గుర్తించేలోపే బస్సు మొత్తం దట్టమైన పొగతో నిండి పోయిందని చెప్పారు. దీంతో ఎటు వెళ్లాలో తెలియక ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారని తెలిపారు.

పొగ కారణంగా బస్సు నుంచి బయటకు రావడం కష్టంగా మారిందని, దీనికి తోడు ప్రయాణికులంతా ఒక్కసారిగా బస్సులోంచి బయటకు పరుగులు తీయడంతో తోపులాట జరిగి కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

**ఐదు ఫైరింజన్లతో మంటల అదుపు**

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారని అధికారులు తెలిపారు. అయితే అప్పటికే బస్సులోని కొంతమంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకున్నారని వెల్లడించారు. ఘటన అనంతరం పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు దర్యాప్తు చేపట్టాయి. ప్రాథమిక విచారణ ప్రకారం.. బస్సు ఏసీ వ్యవస్థలో ఏర్పడిన నిప్పురవ్వ కారణంగా ఇంజన్ లూబ్రికెంట్ ఆయిల్‌కు మంటలు అంటుకుని వేగంగా వ్యాపించినట్టు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి పూర్తి కారణాలపై పోలీ సులు, ఫోరెన్సిక్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. ప్రమా దం తర్వాత యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. కాలిపోయిన బస్సును అక్కడి నుంచి తొలగించే చర్యలు చేపట్టారు. మృతుల గుర్తింపు, గాయ పడిన వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి, బస్సు డ్రైవర్, కండక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘోర ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సాను భూతి తెలిపారు. గాయపడిన వారికి సరైన చికిత్స అందిం చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

### జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి..

# తక్షణమే దిగిపోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ప్రమేయంతో దేశంలో 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. జ్ఞానేశ్ కుమార్ ను ఆయన 'పరిరక్షకులే' కాపాడుతున్నారని మండిపడ్డారు. గురువారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, దేశంలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ మౌనంగా ఉండదని హెచ్చరించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించి గత 10 నెలల్లో ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినా, వాటిని సీఈసీ పట్టించుకోలేదని వచ్చిన మీడియా కథనాలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఎన్నికల సంఘంలో ఈ అంతర్గత విభేదాలే తన ఆరోపణలకు బలమైన ఆధారమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "అబ్‌కీ బార్ 400 పార్" అని, దశాబ్దాల పాటు అధికారంలో ఉంటామని మోదీ, అమిత్ షాలు గతంలో ఎంతో ధీమాగా చెప్పారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యతిరేకత సర్వసాధారణమని, అలాంటిది బీజేపీకి మాత్రం ఎలా వర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. "1971 యుద్ధంలో దేశానికి ఘన విజయం అందించిన ఇందిరా గాంధీ వంటి నేత కూడా ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేకంగా వ్యతిరేక పవనాలు ఉన్నా, అవి అకస్మాత్తుగా ఎలా మాయమయ్యాయి?" అని రాహుల్ నిలదీశారు. దీనికి కారణం 'ఓట్ల దొంగతనం' జరగడమేనని తమ పార్టీ ఒక నిర్ధారణకు వచ్చిందని ఆయన అన్నారు. "ఓట్లను దొంగిలిస్తే రాజ్యాంగానికి పునాదులే ఉండవు. దొంగిలించబడిన ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు చేసే చట్టాలు కూడా చట్టవిరుద్ధమే అవుతాయి. దీనిని 'చట్టాల దొంగతనం' అంటారు. దాని ఫలితంగా సంస్థాగత మార్పులు కూడా అక్రమమే అవుతాయి" అని రాహుల్ వివరించారు. ఈ ప్రక్రియకు బాధ్యులైన మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను దేశద్రోహులుగా అభివర్ణించారు. గతంలో జరిగిన లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దీనిపై మోదీ, షాలపై భవిష్యత్తులో తప్పకుండా విచారణ జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ, "మీరు చేసింది దేశద్రోహంతో సమానం. ఇది రాజ్యాంగంపై, దేశ చట్టాలపై జరిగిన దాడి. ఓటును కాపాడాల్సిన మీరే ఇలా చేశారు. ఇప్పటికైనా రాజీనామా చేసి, దేశ ప్రయోజనాల దృష్ట్యా అప్రూవర్‌గా మారండి" అని హితవు పలికారు. నిజాయతీగా అభ్యంతరాలు వ్యక్తం చేసిన ఇద్దరు కమిషనర్లను ఆయన అభినందించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, దీనిని నిరూపించడానికి తమ వద్ద తగినంత సమాచారం ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కుట్రకు బాధ్యులైన వారికి ఏదో ఒక రోజు తప్పకుండా శిక్ష పడుతుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. కాగా, ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం గతంలోనే స్పందించింది. కమిషనర్ల మధ్య చర్చలు, అభిప్రాయ భేదాలు పరిపాలనలో సాధారణ ప్రక్రియ అని, తుది నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది. అయినప్పటికీ, రాహుల్ చేసిన తాజా ఆరోపణలతో ఈ వివాదం మరింత ముదిరినట్టయింది.

# నవంబర్‌లో విశాఖ సదస్సు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెట్టాలని వినూత్న సూచన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఈ ప్రాంతీయ సదస్సులకు అనుసంధానించాలని చెప్పారు. విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక స్ఫూర్తిని నింపేందుకు 7వ తరగతి నుంచే పాఠ్యాంశాల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను చేర్చాలని, 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని ఆదేశించారు.

**పాత ఒప్పందాల వేగవంతంపై దృష్టి**

సమీక్ష సందర్భంగా, గతంలో కుదిరిన ఒప్పందాలను (ఎంవోయూ) వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడంపై సీఎం ప్రధానంగా దృష్టి సారించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.22.57 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులకు ఎంవోయూలు కుదిరాయని అధికారులు వివరించారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కన్వర్ట్ అయ్యాయని, 247 ప్రాజెక్టుల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్) తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని, కన్వర్ట్ అయిన వాటిలో 75 శాతం ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా పనిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**రీజినల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్ ఖరారు**

రాష్ట్రంలోని ఐదు నగరాల్లో అక్టోబర్ 7 నుంచి 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు జరగనున్నాయి.

అక్టోబర్ 7 (విశాఖపట్నం): ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ, ఫార్మా, మెడ్‌టెక్.

అక్టోబర్ 12 (కాకినాడ): మారిటైమ్, షిప్ బిల్డింగ్, గ్రీన్ హైడ్రోజన్, ఆక్వా ఎగుమతులు.

అక్టోబర్ 16 (గుంటూరు): గవర్నెన్స్, రాజధాని నిర్మాణం, క్వాంటం వ్యాలీ, అర్బన్ ఇన్‌ఫ్రా.

అక్టోబర్ 23 (అనంతపురం): ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక ఇంధనం.

అక్టోబర్ 26 (తిరుపతి): టూరిజం, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ.

ఈ ప్రాంతీయ సదస్సుల్లోనే చాలా వరకు ఎంవోయూలు పూర్తవుతాయని, ప్రధాన సదస్సులో మాత్రం కీలక ప్రాజెక్టులు, ఉన్నత స్థాయి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ప్రపంచవ్యాప్తంగా ప్రచారం.. భారీగా రోడ్‌షోలు**

'ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్‌షిప్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సుకు అంతర్జాతీయంగా ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దేశీయంగా చెన్నై, బెంగళూరులో రోడ్‌షోలు పూర్తి కాగా, త్వరలో అహ్మదాబాద్, హైదరాబాద్, ముంబైలో నిర్వహించనున్నారు. సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌లలో అంతర్జాతీయ రోడ్‌షోలు పూర్తయ్యాయి. స్వీడన్, జపాన్, చైనాలోనూ త్వరలో జరగనున్నాయి. ఈ సదస్సుకు 11 మంది అంతర్జాతీయ మంత్రులు, 21 దేశాల ప్రతినిధులు ఇప్పటికే తమ షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. అక్టోబర్ 8న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించను న్నారు. మరోవైపు, కాపులుప్పాడలో నిర్మించే కన్వెన్షన్ సెంటర్‌ను బహుళ ప్రయోజనాలకు అనువుగా తీర్చిదిద్దాలని, రాజమండ్రిలోని సెంటర్‌ను గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు.

# సీఈసీకి సీజేపీ అల్టిమేటం

(మొదటిపేజీ తరువాయి)

దిగుతామని హెచ్చరించింది. గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీజేపీ కన్వీనర్ అభిజీత్ దీప్కే, కో కన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా మాట్లాడారు. చీఫ్ ఎలక్షన్ కమిటీసణర్ అతిపెద్ద జాతి వ్యతిరేకి అని, జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, భారత ప్రజాస్వామ్యానికి ఆయన పెను ప్రమా దంగా మారినట్టు విమర్శించారు. ప్రజాస్వామ్య సూత్రా లకు వ్యతిరేకంగా ఆయన వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వం లోని ఎన్నికల సంఘం ఓటర్ల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరి స్తోందని విమర్శించారు. సీఈసీగా ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాతే, ఎవరికి ఓటు రావాలి, ఎవరికి ఓటు వద్దు అన్ని విషయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తోందని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మోడీ ఇంటి చప్రాసీగా మారారని మండిపడ్డారు. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని, కాబట్టి బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహిం చబడుతున్నాయని గుర్తు చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించారంటూ ధ్వజమెత్తారు. 30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ తొలగింపులపై స్పష్టత ఇవ్వాలని, ప్రభావిత ఓటర్లకు సమర్థవంతమైన పునఃపరిశీలన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 13 కోట్ల మంది ఓటర్లను తొలగించడమేమీ చిన్న సంఖ్య కాదు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ, ప్రతిపక్షాల మధ్య తేడా కేవలం 2 శాతం ఓట్లు మాత్రమే అని తెలిపారు. 13 కోట్ల మంది ఓటర్లను డిలీట్ చేయడం అంటే, దాదాపు 13 నుంచి 14 శాతం ఓట్లను తొలిగించడమే అవుతుందని అన్నారు. ఆ 2 శాతం వ్యత్యాసాన్ని పెంచేందుకు జ్ఞానేశ్ కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు.

**మూడు ప్రధాన డిమాండ్లు**

సీఈసీ రాజీనామాతో పాటు ఎస్ఐఆర్‌కు సంబంధించిన ప్రక్రియపై సీజేపీ పలు డిమాండ్లు చేసింది. సీఈసీపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని, సర్‌లో మరిన్ని పేర్ల తొలగింపును నిలిపివే యాలని కోరింది. జనవరి 2025 ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా ఉంచి, పేర్ల తొలగింపులను ధ్రువీకరించే వరకు రికార్డులను భద్రపరచాలని డిమాండ్ చేసింది. అలాగే సర్‌కు సంబంధించిన రికార్డులను సుప్రీంకోర్టుకు లేదా న్యాయపరమైన పర్యవేక్షణలోని స్వతంత్ర విచారణకు అప్పగించాలని కోరింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేసి, విస్తృత సంస్థాగత, పౌర సమాజ భాగస్వామ్యంతో కొత్త విధానాన్ని తీసుకురావాలని సీజేపీ కోరింది. తమ డిమాండ్లపై 48 గంటల్లో సిఈసి స్పందించకపోతే దేశవ్యాప్త ఆందోళనకు దిగుతామని సీజేపీ నేతలు ప్రకటించారు. ఢిల్లీలో గతంలో నిర్వహించిన నిరసనల తరహాలో 'జంతర్‌మంతర్-2.0' చేపడ తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాల సవరణపై తలెత్తిన సందేహాలకు ప్రజలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని సీజేపీ డిమాండ్ చేశారు. బిజెపికి స్పష్టమైన మెజారిటీ రాకపోవచ్చనే భయంతోనే ప్రాంతీయ శక్తులను బలహీనపరి చేందుకు ఈ వ్యూహం పన్నారని విమర్శించారు. పశ్చిమబెంగాల్లో మమత బెనర్జీ నియోజకవర్గంలో 51 వేల ఓట్లు తొలగించారని, ఆమె కేవలం 15 వేల ఓట్లతో ఓటమి పాలైందని అన్నారు. తమిళనాడు మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నియోజకవర్గంలో లక్ష ఓట్లు తొలగించారని, అక్కడ ఆయన కేవలం తొమ్మిది వేలతో ఓటమి చెందారని తెలిపారు. ఢిల్లీలో కూడా ఇదే జరిగిందని చెప్పారు. అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేసే నియోజకవర్గంలో 40 వేల ఓట్లు తొలగించారని, ఆయన కేవలం నాలుగు వేలు ఓట్లతోనే ఓటమి చెందారని తెలిపారు. ప్రతిపక్ష నేతలను దెబ్బతీసేలా ఓట్ల తొలగింపులు జరుగుతుంటే, దానిని స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలు అని ఎలా అంటారని ప్రశ్నించారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా విషయంలో తాము వెనక్కు తగ్గేదే లేదని తేల్చి చెప్పారు.

# సంపాదకీయం

## ప్రియాంకే ఎక్కువ క్రౌడ్ పుల్లరా




కాంగ్రెస్ నాయకత్వంలో అంతర్గతంగా ఒక కీలకమైన వ్యూహాత్మక మార్పు జరుగుతోంది. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను, ప్రచార సారథ్యాన్ని రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ వాద్రాకే అప్పగించాలని భావిస్తున్నారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత స్థానానికే పరిమితమవుతుండగా.. క్షేత్రస్థాయిలో అసెంబ్లీ ఎన్నికల బాధ్యతను ప్రియాంక భుజాలకెత్తేలా రోల్ డివిజన్ జరుగుతోంది. రాష్ట్రాల ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ప్రచార శైలికి వస్తున్న ప్రజా స్పందన, ఆమె సక్సెస్ రేట్. గతంలో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ఎన్నికల్లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్నప్పుడు సైతం ప్రియాంక నేతృత్వంలో సాగిన దూకుడు ప్రచారం కాంగ్రెస్‌కు అద్భుత ఫలితాలనిచ్చింది. ముఖ్యంగా ఆమె ప్రసంగించే తీరు, ప్రజలతో మమేకమయ్యే విధానం, తన నాయనమ్మ ఇందిరా గాంధీని గుర్తుకు తెచ్చే హావభావాలు ఉత్తర, మధ్య భారత ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటాయి. స్థానిక నేతల మధ్య ఉండే గ్రూపు తగాదాలను చక్కదిద్దడంలోనూ, మహిళా ఓటర్లను ప్రభావితం చేయడంలోనూ ప్రియాంక అనుసరించే శైలి రాహుల్ కంటే చాలా ఎక్కువ ప్రభావాన్ని చూపుతోంది. కాంగ్రెస్ నాయకత్వంలో అంతర్గతంగా ఒక కీలకమైన వ్యూహాత్మక మార్పు జరగబోతున్నట్లు తెలుస్తోంది. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను, ప్రచార సారథ్యాన్ని రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ వాద్రాకే అప్పగించాలని భావిస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను స్థానిక అంశాలపైనే ఉంచడం కాంగ్రెస్‌కు సాధ్యమవుతోంది. ఎంపీగా గెలిచిన తర్వాత ప్రియాంక కేవలం తెరవెనుక సంస్థాగత సర్దుబాట్లు చూసే నాయకురాలిగా కాకుండా.. పూర్తిస్థాయి మాస్ లీడర్‌గా ఆమెను ముందంజలో ఉంచాలని కాంగ్రెస్ పెద్దలు డిసైడ్ అయ్యారు. కానీ "రాహుల్‌ను అసెంబ్లీ ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించి, ప్రియాంకకు అప్పగిస్తున్నారు" అని చెప్పడానికి ప్రస్తుతం పరిస్థితులు సరిపోవు. మోదీ వర్సెస్ రాహుల్ గా మార్చి రాష్ట్ర స్థాయి ఎన్నికలను సైతం జాతీయాకరణ చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోంది. అయితే, ప్రియాంక రంగంలోకి దిగితే ఆ సమీకరణం మారుతుంది. ఆమె స్థానిక సమస్యలు, ధరల పెరుగుదల, మహిళా సంక్షేమం, నిరుద్యోగం వంటి అంశాల చుట్టూనే ప్రచారాన్ని నడిపిస్తూ బీజేపీపై ఎదురుదాడి చేస్తారు. దీనివల్ల రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను స్థానిక అంశాలపైనే ఉంచడం కాంగ్రెస్‌కు సాధ్యమవుతోంది. ఎంపీగా గెలిచిన తర్వాత ప్రియాంక కేవలం తెరవెనుక సంస్థాగత సర్దుబాట్లు చూసే నాయకురాలిగా కాకుండా.. పూర్తిస్థాయి మాస్ లీడర్‌గా ఆమెను ముందంజలో ఉంచాలని కాంగ్రెస్ పెద్దలు డిసైడ్ అయ్యారు. ఈ అంశంలో కొన్ని సవాళ్లు లేకపోలేదు. ప్రియాంక ఇమేజ్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ.. స్థానిక బలమైన నాయకత్వం, గ్రౌండ్ లెవల్ బూత్ మేనేజ్‌మెంట్ లేకపోతే కేవలం వ్యక్తుల చరిష్మాతోనే ఎన్నికలను గెలవలేమని గత ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో నిరూపితమయింది. కాంగ్రెస్ ఇప్పటికే కొన్ని రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలను నియమిస్తూ, ఎన్నికల రాష్ట్రాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది. అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే, 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీనే ప్రచారాన్ని నడిపిస్తారని కొత్త రాష్ట్ర ఇన్‌చార్జి సచిన్ పైలట్ స్పష్టంగా చెప్పారు. ఉత్తరాఖండ్‌లో కూడా కాంగ్రెస్ ప్రణాళికలో ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముగ్గురూ ప్రచారంలో పాల్గొనడం కనిపిస్తోంది. అంటే ఇప్పటి వరకు "రాహుల్‌కు అసెంబ్లీ ఎన్నికల నుంచి పూర్తిగా విముక్తి" అనే సూచనలు కనిపించడం లేదు. అవును. దీనికి ఒక ముఖ్యమైన ఉదాహరణ 2026 అసోం ఎన్నికల సమయంలో కనిపించింది.

కాంగ్రెస్ ప్రియాంక గాంధీని అస్సాం చైర్‌పర్సన్‌గా నియమించింది. ఈ కమిటీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ప్రక్రియలో కీలక పాత్ర పోషించింది. అంటే ప్రియాంక పాత్ర కేవలం సభల్లో ప్రచారం చేయడం వరకు కాకుండా టికెట్ల ఎంపిక, రాష్ట్ర స్థాయి ఎన్నికల వ్యూహం, సంస్థాగత సమన్వయం వంటి అంశాల వైపు కూడా విస్తరిస్తున్న సంకేతాలు ఉన్నాయి. అయితే ఇదే సమయంలో ఒక ఆసక్తికరమైన వ్యత్యాసం ఉంది. 2027 ఉత్తరప్రదేశ్ ఎన్నికల కోసం కాంగ్రెస్ చేపడుతున్న పునర్వ్యవస్థీకరణను పరిశీలించిన పార్టీ రాహుల్ గాంధీ బృందానికే ఐఖ ప్రచార బాధ్యతను ఎక్కువగా అప్పగించే దిశలో ఉందని పార్టీ వర్గాలను ఉటంకించింది. ఆగస్టులో జరిగిన యూపీ కాంగ్రెస్ సమావేశానికి రాహుల్, ఖర్గే హాజరైనా, ప్రియాంక హాజరు కాలేదని కూడా ఆ కథనం పేర్కొంది. కాబట్టి ప్రస్తుతం కనిపిస్తున్నది. కాంగ్రెస్ సంక్షోభంలో ఉన్న ప్రతిసారీ ఒక సంజీవనిలా కనిపించే ప్రియాంక ఫ్యాక్టర్‌ను.. ఈసారి పూర్తిస్థాయిలో ప్రయోగించి అసెంబ్లీ పోరుల్లో బీజేపీని నిలువరించాలని అధిష్ఠానం గట్టి పట్టుదలతో ఉంది. రాహుల్-ప్రియాంకల ఈ సరికొత్త పవర్ షేరింగ్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాల స్థాయిలో ఎంతవరకు పునరుజ్జీవాన్ని తెస్తుందో

# క్రౌడ్ ఫండింగ్ కాదు...
# ప్రభుత్వ భరోసా కావాలి!

- అరుదైన వ్యాధుల చిన్నారులకు ప్రభుత్వ అండ ఏదీ?
- కోట్ల ఖర్చుతో చికిత్స.. దాతల దయపై ఆధారపడుతున్న కుటుంబాలు
- సోషల్ మీడియా వేదికగా విరాళాల కోసం తల్లిదండ్రుల వేడుకోలు
- ఆలస్యమయ్యే కొద్దీ ఆరోగ్యం క్షీణించే ప్రమాదం..
- వేగవంతమైన వైద్యం అవసరం





**అనంతపురం – సూర్య వాస్తవం ప్రత్యేక కథనం :** అరుదైన వ్యాధులతో బాధపడుతున్న శ్యాంనందన్, అశ్వర్థ్ చిన్నారులను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం.

డీఎండీ, ఎస్ఎంఏ వంటి అరుదైన జన్యుపరమైన వ్యాధులకు ఖరీదైన చికిత్సలు అవసరమవుతున్న నేపథ్యంలో సాధారణ కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయి. వీరిద్దరే కాదు మన రాష్ట్రంలో చాలా మంది ఉండచ్చు. కొన్ని చికిత్సలు, ప్రత్యేక ఔషధాలకు అయ్యే వ్యయం లక్షలు, కోట్ల రూపాయలకు చేరుతుండటంతో తల్లిదండ్రులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. అంతటి మొత్తాన్ని సమకూర్చుకునే స్థోమత లేక చాలామంది క్రౌడ్ ఫండింగ్‌ను ఆశ్రయిస్తున్నారు. సోషల్ మీడియా, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా తమ చిన్నారి పరిస్థితిని ప్రజల ముందుకు తీసుకెళ్లి ఆర్థిక సహాయం చేయాలని వేడుకుంటున్నారు. రోజూ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి విజ్ఞప్తులు కనిపిస్తున్నాయి. అయితే సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విజ్ఞప్తి నిజమా? కాదా? అనే సందేహం ప్రజల్లో ఉండటం సహజం. ఫలితంగా నిజం గా సహాయం అవసరమైన కుటుంబాలకు కూడా తగిన స్పందన లభించకపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**విరాళాలు వచ్చేలోగా... ఆరోగ్యం క్షీణిస్తే?**

అరుదైన వ్యాధులతో బాధపడుతున్న కొందరు చిన్నారులకు చికిత్సను వీలైనంత త్వరగా ప్రారంభించడం వైద్యపరంగా కీలకమని నిపుణులు చెబుతున్నారు. అయితే భారీ మొత్తంలో డబ్బు సమకూర్చుకునే ప్రయత్నంలో సమయం గడిచిపోవడం కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు చిన్నారి ఆరోగ్యం.. మరోవైపు కోట్ల రూపాయల వైద్య ఖర్చు.. మధ్యలో తల్లిదండ్రుల నిస్సహాయత. ఇలాంటి పరిస్థితుల్లో దాతల కోసం సోషల్ మీడియాలో రోజూ వేడుకోవాల్సి రావడం సమాజం, ప్రభుత్వ వ్యవస్థల ముందున్న ప్రశ్నగా మారుతోంది.

**ప్రభుత్వమే భరోసా ఇవ్వాలి**

అరుదైన వ్యాధుల చికిత్సను పూర్తిగా ప్రజల విరాళాలపై ఆధారపడే పరిస్థితి లేకుండా ప్రత్యేకమైన, వేగవంతమైన సహాయ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. అర్హులైన చిన్నారులను త్వరగా గుర్తించి, వారి వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించే విధానం ఉండాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. ప్రత్యేక సహాయ నిధి, ఖరీదైన ఔషధాల అందుబాటు, అవసరమైన వైద్య సేవలకు వేగవంతమైన ఆర్థిక సహాయం వంటి చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**తల్లిదండ్రుల బాధ్యతా..? ప్రభుత్వ బాధ్యతా..?**

చిన్నారి ప్రాణాలను కాపాడుకోవడానికి తల్లిదండ్రులు ఇంటింటికీ వెళ్లి విరాళాలు అడగాల్సిన పరిస్థితి ఎందుకు రావాలి? తమ పిల్లల బాధను సోషల్ మీడియాలో పదేపదే పంచుకుని సాయం కోసం వేడుకోవాల్సిన అవసరం ఎందుకు ఏర్పడాలి? కోట్ల రూపాయల చికిత్స ఖర్చును భరించలేని కుటుంబాలకు ప్రభుత్వ వ్యవస్థ నుంచి వేగంగా సహాయం అందే విధానం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం లేదా?

**ఇలాంటి ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్నాయి.**

అరుదైన వ్యాధులతో పోరాడుతున్న చిన్నారులకు చికిత్స అందించేందుకు ప్రభుత్వ సహాయ వ్యవస్థ మరింత అందుబాటులోకి రావాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. చిన్నారి ప్రాణానికి ధర నిర్ణయించలేం.. కానీ చికిత్స ఖర్చును భరించలేని కుటుంబం ఆర్థిక పరిస్థితుల కారణంగా నిస్సహాయంగా మారే పరిస్థితి మాత్రం రాకూడదు. క్రౌడ్ ఫండింగ్‌పై ఆధారపడే పరిస్థితికి ముగింపు పలికి.. అరుదైన వ్యాధులతో పోరాడుతున్న చిన్నారులకు ప్రభుత్వం భరోసాగా నిలవాల్సిన సమయం ఆసన్నమైంది.

**విరాళాల కోసం కాదు...**
**వైద్యం కోసం ప్రభుత్వ భరోసా కావాలి!**

ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కథనాన్ని విస్తృతంగా పంచాలని విజ్ఞప్తి.

– లక్ష్మీ జగదీశ్వర్
టౌన్ ఇన్‌చార్జ్
సూర్య వాస్తవం దినపత్రిక

# సబ్ కోర్టు ఏర్పాటుకు సహకరించండి..

- ఎమ్మెల్యేను కోరిన న్యాయవాదులు...!
- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం
- న్యాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :** డివిజన్ కేంద్రమైన పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటు చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌ను పత్తికొండ బార్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో న్యాయవాదులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, ఉపాధ్యక్షులు రవికుమార్, సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ, కృష్ణయ్య తదితరులు మాట్లాడుతూ.. పత్తికొండ డివిజన్ కేంద్రంగా ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి కీలక డివిజన్ కేంద్రంలో సబ్ కోర్టు లేకపోవడం వల్ల కక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటు చేస్తే కక్షిదారులకు, న్యాయవాదులకు ప్రయాణ భారం, సమయం తగ్గడంతో పాటు న్యాయ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని వివరించారు. సబ్ కోర్టు ఏర్పాటుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్.. పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన విషయాన్ని న్యాయశాఖ మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లి, తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణస్వామి, సూరాజ్ నబి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బేతంచర్ల అభివృద్ధికి రూ.86.5 కోట్లతో భారీ పనులుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోట్ల



**బేతంచర్ల – సూర్య వాస్తవం:** బేతంచర్ల పట్టణ సమగ్ర అభివృద్ధికి మరో భారీ ముందడుగు పడింది. పట్టణంలో దాదాపు .86.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నిధులతో సి.సిరోడ్లు, లైటింగ్, డ్రైన్ల నిర్మాణం, అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి వసతులు, కాలువల అభివృద్ధి, నగర్ పంచాయతీ భవన నిర్మాణం తదితర మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. బేతంచర్ల పట్టణంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, లైటింగ్ వంటి సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 86.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులతో బేతంచర్ల పట్టణ రూపురేఖలు మరి మారనున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ విజిట్‌కు పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హుస్సేనాపురం

**ప్యాపిలి– సూర్య వాస్తవం:** ప్యాపిలీ మండల పరిధిలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హుస్సేనాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం బి. చంద్రమౌళి ఆదేశాల మేరకు 10వ తరగతి ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు డోన్ పట్టణం లోని ప్రభుత్వ ఐటీఐ (ఐటి ) కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు తరగతి గది చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పరిశ్రమల పనితీరుపై అవగాహన కల్పించేందుకు హెచ్.ఎమ్ పర్యవేక్షణలో ఈ పారిశ్రామిక సందర్శన (ఇండస్ట్రియల్ విజిట్ ) ఏర్పాటు చేశారు. ఈ సందర్శనలో భాగంగా వృత్తి విద్యా కోర్సుల ప్రాధాన్యతను, ఐటీఐ లోని వివిధ సాంకేతిక విభాగాలను విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి. మోహన్ రెడ్డి, వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఎస్. చిన్న పుల్లయ్య, ఆర్. శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఇటువంటి సందర్శనలు వారి భవిష్యత్తు కెరీర్ గైడెన్స్‌కు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## స్థానిక ఎన్నికలపై... జనసేన ఫోకస్...!

- ఉరవకొండలో జనసేన రాజకీయ బలోపేతంపై నాయకుల మధ్య కీలక చర్చ...
- ప్రజలతో నిరంతరం మమేకమై జనసేనకు మరింత బలం చేకూర్చాలని సూచన
- కలిసికట్టుగా పనిచేస్తే ఉరవకొండలో జనసేన సత్తా చాటుతామన్న గౌతం కుమార్



**ఉరవకొండ టౌన్ – సూర్య వాస్తవం :** ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, మండల అధ్యక్షుల కీలక సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేయాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతం కుమార్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలో అధిష్టానం నిర్ణయించిన స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దేందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ అవకాశాలు కల్పిస్తున్నారని గౌతం కుమార్ పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేసి సమష్టిగా పనిచేస్తే ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన సత్తా చాటుతామని అన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఉరవకొండ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, వజ్రకరూరు అధ్యక్షుడు కేశవ్, విడపనకల్లు అధ్యక్షుడు గోపాల్, కుడేరు అధ్యక్షుడు నాగేష్, నాయకులు దేవేంద్ర, రాజేష్, హరి శంకర్, మధు, రమేష్, ధనుంజయ, సాయి, సూర్య నాయక్, కృష్ణ, దేవ, బోగేష్, రవి నాయక్, సురేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో... విద్యార్థులకు శక్తి టీమ్ అవగాహన సదస్సు...!

- సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచన
- విద్యార్థుల భద్రతకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ 2 టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో ఏపీ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు అర్బన్ సబ్ డివిజన్ శక్తి టీమ్ హాజరైంది. ఎస్పీ, అర్బన్ డీఎస్పీ ఆదేశాల మేరకు విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ వినియోగం, ఆపద సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి, డయల్ 100/112 సేవలను ఎప్పుడు, ఎలా వినియోగించుకోవాలి అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. అలాగే సోషల్ మీడియాలో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డీపీగా వ్యక్తిగత ఫొటోలు పెట్టడం వల్ల ఫొటో మార్ఫింగ్‌కు గురయ్యే అవకాశాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు ఎదుర్కొనే ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వంటి సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి విషయంలో పోలీసులను ఆశ్రయించే విధానాన్ని తెలియజేశారు. సైబర్ క్రైమ్, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, ఎలాంటి ఆపద ఎదురైనా భయపడకుండా పోలీసుల సహాయం పొందాలని శక్తి టీమ్ సూచించింది.

## సేవా స్ఫూర్తితోనే సమాజ అభివృద్ధి: ప్రిన్సిపాల్ ఆంజనేయులు





**కణేకల్ –సూర్య వాస్తవం:** ప్రభుత్వ జూనియర్ కళాశాల కణేకల్‌లో గురువారం ఎన్ఎస్ఎస్ నేషనల్ సర్వీస్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రాముఖ్యత, లక్ష్యాలు, సమాజ సేవలో విద్యార్థుల పాత్రపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ. ఆంజనేయులు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం, పరిసరాల పరిశుభ్రత, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారాబాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్--1 డీకే రవినాయక్, యూనిట్--2వై. రామాంజనేయులు విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ఉద్దేశాలు, సేవా కార్యక్రమాల నిర్వహణ విధానం గురించి వివరించారు. జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ప్రసాద్, వెంకటేశులు, ధనుంజయ, అన్వర్ భాష, శైలజ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

# రాయదుర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న కాలవ శ్రీనివాస్..

- మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం: మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి.
- కలిసికట్టుగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- ప్రజల ఆశీస్సులతో పట్టణం మరింత అభివృద్ధి చేస్తాం.. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు





**రాయదుర్గం –సూర్య వాస్తవం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సమన్వయకర్త, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి కల్యాణ మండపంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు పోటీచేసే ప్రతి స్థానంలో విజయభేరి మోగించాలన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం కోలుకుంటూ అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం లభిస్తోందన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో పాటు రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రం ఉజ్వల భవిష్యత్తు దిశగా పయనిస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిరంతరం కృషి చేస్తూ, పట్టుదలతో అధిక నిధులు సాధిస్తున్నారని ఏరాసు ప్రతాపరెడ్డి కొనియాడారు. రెండేళ్లలో రాయదుర్గం పట్టణ అభివృద్ధి కోసం సుమారు రూ.250 కోట్ల నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని ప్రశంసించారు. చాలా నియోజకవర్గాల్లో నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు, మనస్పర్థలు ఉంటాయని, అయితే రాయదుర్గం నియోజకవర్గంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ పార్టీని ముందుకు నడిపించడం ఆనందంగా ఉందన్నారు. ఇదే ఐక్యతను కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన వైకాపాను ఘోరంగా ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి పేరును అడ్డుపెట్టుకుని ప్రజల సొమ్మును అక్రమంగా ఆర్జించారని విమర్శించారు. అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తిరిగి రాష్ట్ర పాలన వెళ్లకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం కష్టంగా మారిందని ఏరాసు ప్రతాపరెడ్డి వ్యాఖ్యానించారు. పగ, ద్వేషం, ప్రతీకారం, అసూయతో నిత్యం రగిలిపోతూ రాష్ట్రంలో గొడవలు సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, శాంతి భద్రతలు మెరుగుపడటం, ప్రజలు ప్రశాంతంగా జీవించడం ఆయనకు ఏమాత్రం ఇష్టం లేదని విమర్శించారు. ఇలాంటి విచిత్రమైన సంకుచిత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి చేతుల్లోకి పాలన వెళితే... రాష్ట్రం మరింత వెనుక పడుతుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైకాపాకు భవిష్యత్తు లేకుండా చిత్తుచిత్తుగా ఓడించాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందగలిగే మంచి అభ్యర్థులను ఎంపిక చేసుకునే బాధ్యత గ్రామ, మండల స్థాయి నాయకులదేనని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పరస్పర అవగాహన, అంగీకారం, సర్దుబాటుతో వ్యవహరించాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. మంచి అభ్యర్థులను ఎంపిక చేసుకుని కూటమి పోటీ చేసే అన్ని స్థానాల్లో విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, వైకాపా చేస్తున్న కుట్ర రాజకీయాలు, గత ప్రభుత్వ విధ్వంసకర పాలనను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు. ప్రశాంతమైన రాయదుర్గాన్ని నిర్మించుకుంటూ ప్రజలకు భద్రత, సంక్షేమం, అభివృద్ధిని అందించగలుగుతున్నామని తెలిపారు. రాయదుర్గంలో ఓటు అడిగే హక్కు ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. వాస్తవాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలుగుదేశం పార్టీకి రాయదుర్గం నియోజకవర్గం కంచుకోటని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మరోసారి రుజువు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కాలవ భరత్‌తో పాటు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు వన్నారెడ్డి, మోహన్ రెడ్డి, మల్లెన్న, కాలువ సన్నన్న, కురుబ హనుమంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు. హనుమంత రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు, మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు కడ్డీపుడి మహబూబ్ బాషా, బుదురు తిప్పేస్వామి, బండి భారతి, ప్రశాంతి, పద్మజ, గాజుల వెంకటేష్, రావుత్ రాజశేకర్, భలే శంకర్, గుద్దిటి లోకేష్, మోపురి అశోక్, పోరాళ్ల ధనర్జున, బంగి శంకర్, ఆటో వెంకటేశులు, విజయ్ కుమార్, బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రాజకీయాలు మానుకోండి: ఎమ్మెల్యే కాలవ

- దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం
- అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ అబద్ధాల ప్రచారం..
- ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



**రాయదుర్గం – సూర్య వాస్తవం:** పట్టణ అభివృద్ధిని పక్కనపెట్టి చెత్త అంశాన్ని రాజకీయంగా వాడుకోవడం మానుకోవాలని వైసీపీ నేతలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని, అభివృద్ధిపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని డంపింగ్ యార్డులో కొనసాగుతున్న చెత్త శుద్ధీకరణ ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు.

**దశాబ్దాల చెత్తకు శాశ్వత పరిష్కారం**

రాయదుర్గం పట్టణంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్త సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. డంపింగ్ యార్డులో సుమారు లక్ష మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా శుద్ధీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటివరకు సుమారు 87 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధీకరించినట్లు వెల్లడించారు.

**మరో మూడు నెలల్లో పూర్తి**

డంపింగ్ యార్డులో మిగిలి ఉన్న చెత్తను కూడా మరో మూడు నెలల్లో పూర్తిగా శుద్ధీకరిస్తామని కాలవ శ్రీనివాసులు తెలిపారు. చెత్త తొలగింపుతో పట్టణ ప్రజలకు పర్యావరణపరంగా మేలు కలుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో డంపింగ్ యార్డు ప్రాంతాన్ని పూర్తిగా పరిశుభ్రంగా మార్చి, ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేలా పార్కును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

**చెత్త నిర్వహణకు రూ.13.03 కోట్లు**

డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను శుద్ధీకరించేందుకు రూ.8.54 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అలాగే పట్టణంలో ప్రతిరోజూ ఉత్పత్తి అవుతున్న సుమారు 29 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించడం, మరుగుదొడ్ల వ్యర్థాలను శుద్ధీకరించడం వంటి పనులకు మరో రూ.4.47 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా చెత్త తొలగింపు, నిర్వహణ కోసం కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సుమారు రూ.13.03 కోట్లు వెచ్చిస్తోందని పేర్కొన్నారు.

**ఐదేళ్ల అభివృద్ధి వ్యయంపై ప్రశ్నలు**

వైకాపా ఐదేళ్ల పాలనలో రాయదుర్గం పట్టణ అభివృద్ధికి చేసిన ఖర్చు, ప్రస్తుత ప్రభుత్వం చెత్త నిర్వహణకు చేస్తున్న వ్యయంతో పోలిస్తే తక్కువగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైకాపా పాలనలో రాయదుర్గం పట్టణానికి రూ.31.31 కోట్లు మంజూర య్యాయని, అందులో రూ.8.15 కోట్లు విద్యుత్ బిల్లుల చెల్లింపులకు వెళ్లాయని తెలిపారు. రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధి దీపాల కోసం రూ.10.27 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

**నాడు-నేడు, ఆరోగ్య కేంద్రాలకు నిధులు**

వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు--నేడు పథకం కింద రాయదుర్గం పట్టణానికి రూ.6.74 కోట్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాల కోసం మరో రూ.2.40 కోట్లు వచ్చినట్లు కాలవ తెలిపారు. ఈ గణాంకాలను ప్రజల ముందుంచుతున్నామని, అభివృద్ధి విషయంలో ఎవరు ఎంత నిధులు తీసుకొచ్చారు, ఏ పనులకు ఎంత ఖర్చు చేశారు అనే అంశాలపై స్పష్టత ఉండాలని అన్నారు.

**మెట్టు గోవిందరెడ్డిపై విమర్శలు**

వైసీపీ నేత మెట్టు గోవిందరెడ్డి చెత్త సమస్యపై రాద్ధాంతం చేస్తూ పట్టణ ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న చెత్త శుద్ధీకరణ పనులను ప్రజలు ప్రత్యక్షంగా పరిశీలించవచ్చని చెప్పారు. సమస్యను రాజకీయంగా చూడకుండా పట్టణ ప్రయోజనాల కోణంలో చూడాలని సూచించారు.

**బహిరంగ చర్చకు టీడీపీ సిద్ధం**

రాయదుర్గం అభివృద్ధికి సంబంధించి వాస్తవాలు, నిధుల మంజూరు, ఖర్చుల వివరాలను వెల్లడించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని కాలవ శ్రీనివాసులు తెలిపారు. అవసరమైతే బహిరంగ చర్చకు, ఇన్‌కెమెరా సమావేశానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనితీరుపై ఆరోపణలు చేసే ముందు గణాంకాలను పరిశీలించాలని సూచించారు.

**అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం**

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాయదుర్గం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ప్రజారోగ్యం తదితర అంశాల్లో అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల సహకారంతో రాయదుర్గం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి, ఇతర పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాయదుర్గం ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని, పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి అండగా నిలవాలని కాలవ శ్రీనివాసులు కోరారు. రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని వైసీపీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు కడ్డీపుడి మహబూబ్ బాషా, బుదురు తిప్పేస్వామి, రావుత్ రాజశేఖర్, భలే శంకర్, గుద్దిటి లోకేష్, మోపురి అశోక్, పోరాళ్ల ధనర్జున, బంగి శంకర్, ఆటో వెంకటేశులు

## పోలింగ్ కేంద్రాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి...!

- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు
- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఫోర్త్ టౌన్ పోలీసులు
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ ఏపీ మస్తాన్





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏపీ మస్తాన్ మంగళవారి కాలనీలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం పరిసరాలు, భద్రతా పరిస్థితులు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన చర్యలను పరిశీలించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పోలీస్ శాఖ తరఫున అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఉరవకొండ రూరల్ సీఐగా...
## ఈరన్న బాధ్యతల స్వీకరణ...!

- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం..
- చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు
- మట్కా, అక్రమ మద్యం, ఇసుక దందాపై ప్రత్యేక నిఘా



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** ఉరవకొండ రూరల్ సీఐగా ఈరన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తా మని తెలిపారు. మట్కా, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా తదితర అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే విషయంలో ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలని సూచించారు. అల్లర్లకు పాల్పడే వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియ జేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం చట్టవిరుద్ధమని సీఐ ఈరన్న తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- లేకుంటే కఠిన చర్యలు తప్పవు : డీసీహెచ్ఎస్



**పామిడి - సూర్య వాస్తవం:** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలి లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్(డీసీహెచ్ఎస్) వెంకటరావు హెచ్చరించారు. స్థానిక పామిడి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి(సీహెచ్సీ)ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధులకు ఆలస్యంగా హాజరవుతున్న, గైర్హాజరైన సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఇతరుల వాహనాలు పార్కింగ్, కుక్కలు విహారం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని గదులను శుభ్రపరచి వినియోగించుకోవాలన్నారు. స్టోర్ రూములుగా మార్చడంపై మండిపడ్డారు. రోగులకు సౌకర్యవంతమైన ఏర్పాటు చేయాలన్నారు. రోగులు వేచి ఉండే గదులు, హాలులో బెంచీలు, ఫ్యాన్లు వేయాలన్నారు. లైట్స్, బెంచీలు, ఫార్మాసిస్టు గది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూదులు వేసే గదిలో మంచం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పీడియాట్రిక్ గది తలుపును వెంటనే రిపేర్ చేయించాలన్నారు. ఆసుపత్రితో పాటు, ఆవరణం మరింతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు అవసరమైన పరికరాలు, మందుల నివేదికను అందజేయాలన్నారు. వచ్చే ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సంజీవిని పథకం ద్వారా డిజిటల్ విధానంతో వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో రోగి, వైద్య సేవల వివరాలు ఆన్లైన్లో పొందుపరచడం జరుగుతుందన్నారు. తద్వారా స్పెషలిస్టులకు ఆరోగి రిపోర్టులు చూసి వెంటనే అవసరమైన వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. పలు వార్డులలో వైద్యసేవలందు కుంటున్న రోగులతో ముచ్చటించారు. సేవలందించడం బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేష్, శివకార్తీక్ రెడ్డి, కమలాదర, సీపీఓ విజయలక్ష్మి, హెడ్ నర్సు సుధారాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రెల్లిస్ స్కూల్ ఘటనను...
## సుమోటోగా స్వీకరించిన కమిషన్...!

- ట్రెల్లిస్ స్కూల్‌పై బాలల హక్కుల కమిషన్ ఆగ్రహం
- చిన్నారుల భద్రతలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం
- పోలీసులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదంటూ యాజమాన్యానికి ప్రశ్నలు
- చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ లేకపోవడంపై కమిషన్ అసంతృప్తి
- సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని ఆదేశం
- ట్రెల్లిస్ స్కూల్‌కు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చల్లా మధుసూదనరావు, ఉండవల్లి గాంధీబాబు






**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని ట్రెల్లిస్ స్కూల్‌ను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, ఉండవల్లి గాంధీబాబు గురువారం సందర్శించారు. ఇటీవల పాఠశాలలో చిన్నారిపై లైంగిక దాడి జరిగినట్లు వచ్చిన ఘటనను కమిషన్ సుమోటోగా స్వీకరించిన నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టారు. పాఠశాలలో భద్రతా ప్రమాణాలు, విద్యార్థుల రక్షణకు తీసుకుంటున్న చర్యలను కమిషన్ సభ్యులు పరిశీలించారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. పిల్లల రక్షణ కోసం పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ అమలులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సీసీ కెమెరాల మానిటరింగ్‌ను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు సేఫ్ టచ్--అన్‌సేఫ్ టచ్‌పై అవగాహన కల్పించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులతో ఎలా వ్యవహరిస్తున్నారు, విద్యాబోధన ఎలా ఉంది, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉన్నాయా, రన్నింగ్ వాటర్ సౌకర్యం ఉందా వంటి అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ సాజిదా బేగం, ఉరవకొండ సీడీపీఓ శ్రీదేవి పాల్గొన్నారు.

## ముగిసిన జెడ్పీ పాలకవర్గం పదవీకాలం..
## నేటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన...!

- అనంత జెడ్పీకి కలెక్టర్ ఆనంద్.. శ్రీ సత్యసాయి జెడ్పీకి శ్యామ్ ప్రసాద్
- 63 మండలాల ఉమ్మడి జెడ్పీకి ముగిసిన అధ్యాయం.. రెండు జెడ్పీలుగా కొత్త పాలన
- 31 మండలాలతో అనంత జెడ్పీ.. 32 మండలాలతో శ్రీ సత్యసాయి జెడ్పీ





**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గ పదవీకాలం గురువారంతో ముగియడంతో శుక్రవారం నుంచి జెడ్పీలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం కానుంది. అనంతపురం జిల్లా పరిషత్‌కు కలెక్టర్ ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్‌కు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలు చేపట్టను న్నారు. రెండు జిల్లాలకు వేర్వేరు జెడ్పీలు ఇప్పటి వరకు 63 మండలాలతో కొనసాగిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఇక రెండు జెడ్పీలుగా విడిపోయింది. అనంతపురం జిల్లా పరిషత్ పరిధిలో 31 మండలాలు, శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ పరిధిలో 32 మండలాలు ఉండనున్నాయి. దీంతో రెండు జిల్లాల్లోనూ ప్రత్యేకంగా జెడ్పీ పరిపాలన కొనసాగనుంది. కొత్తచెరువులో శ్రీ సత్యసాయి జెడ్పీ కార్యాలయం శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్‌కు తాత్కాలిక కార్యాలయాన్ని కొత్తచెరువు మండల పరిషత్ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేశారు. ఇందుకోసం మండల పరిషత్ కార్యాలయాన్ని మరో ప్రాంతానికి తరలించి, భవనాన్ని జెడ్పీ కార్యాలయానికి కేటాయించారు. కార్యాలయాన్ని అవసరమైన సదుపాయాలతో సిద్ధం చేశారు. శుక్రవారం కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి మంత్రులు సవితమ్మ, సత్యకుమార్ యాదవ్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారు. 17వ ఐఏఎస్‌గా ఆనంద్ ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు 16 మంది ఐఏఎస్ అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా జెడ్పీ పాలనను నిర్వహించారు. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం ముగియడంతో శుక్రవారం నుంచి కలెక్టర్ ఆనంద్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో జెడ్పీ చరిత్రలో 17వ ఐఏఎస్ స్పెషల్ ఆఫీసర్‌గా ఆయన నిలవనున్నారు. శ్రీ సత్యసాయి జెడ్పీకి ఉద్యోగుల కేటాయింపు రెండు జిల్లాలుగా విభజన నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్‌కు ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. ఉమ్మడి జెడ్పీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో సగం మందిని శ్రీ సత్యసాయి జెడ్పీకి కేటాయించారు. ఇందులో ఐదుగురు ఏఓలు, ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లు, 14 మంది జూనియర్ అసిస్టెంట్లు, తొమ్మిది మంది ఆఫీస్ సబార్డినేట్లు ఉన్నారు. అదేవిధంగా టైపిస్టులు, రికార్డు అసిస్టెంట్లు, డ్రైవర్లు, క్లాస్-4 ఉద్యోగులు ఇద్దరేసి చొప్పున కేటాయించారు. స్టెనో (యూడీ), స్టెనో (ఎల్డీ), దఫేదార్, ఎల్ఎలలో ఒక్కొక్కరిని శ్రీ సత్యసాయి జెడ్పీకి కేటాయించారు. వారికి గురువారం సాయంత్రం ఉత్తర్వులు అందజేశారు. శుక్రవారం నుంచి వారు శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్‌లో విధులు నిర్వహించనున్నారు.




## వీఆర్ఏల నిరసనకు మద్దతిచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ 16 నుండి ఆంధ్రప్రదేశ్‌లోని అందరు గ్రామ రెవెన్యూ సహాయకులు వారి వారి మండలాలలోని తహశీల్దారు కార్యాలయాల వద్ద సహాయ నిరాకరణ ఉద్యమం 9వ రోజు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యా జాతిపిత మహాత్మా గాంధీ మీరు భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు, మిమ్మల్నిగా స్ఫూర్తిగా తీసుకొని మేము ఈ సహాయ నిరాకరణ ఉద్యమం చేస్తున్నాము. ఒక చెంప మీద కొడితే ఇంకో చెంప చూపమన్నారు. మేము మీరు చెప్పినట్లుగా అప్పటినుండి ఇప్పటివరకు చూపిస్తూనే ఉన్నాము చెంపలు పగిలి పోయాయి. వీపు చూపిస్తు న్నాము అయినా వీపు పగిలిపోయి పొట్ట మీద కొడుతున్నారు. ఈ విధంగా కొన్ని సంవత్సరాలుగా జరుగుతుంది. ఇక భరించలేక మేము ఈ ఉద్యమాన్ని చేపట్టినాము మీరైనా వీరికి మంచి బుద్ధిని ప్రసాదించాలని మేము మీకు వినతి పత్రం సమర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు వీరన్న మండల నాయకులు అయ్యప్ప లక్ష్మీనారాయణ వీరాంజనేయులు మద్దతు ఇచ్చారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సీనియర్లు, జూనియర్లు పాల్గొన్నారు.

## 25న 14వ బెటాలియన్ ఆధ్వర్యంలో... పోలీస్ పరేడ్...!

- క్రమశిక్షణ, నైపుణ్యం, దేశభక్తిని చాటిచెప్పే కవాతు
- టీడీపీ యువ నాయకుడు సోమర రామకృష్ణకు ఆహ్వానం
- కవాతు కార్యక్రమానికి ఆహ్వానించిన 14వ బెటాలియన్ అధ్యక్షుడు తలారి పెద్దయ్య, ఆర్ఎస్ఐ గఫార్



**అనంతపురం - సూర్య వాస్తవం :** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సేవలో నిరంతరం విధులు నిర్వర్తిస్తున్న అనంతపురం 14వ బెటాలియన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25న పోలీస్ పరేడ్ (కవాతు) కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు మండలం టీడీపీ యువ నాయకుడు సోమర రామకృష్ణ (ఆర్కే)ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈసీ సభ్యుడు, 14వ బెటాలియన్ జిల్లా అధ్యక్షుడు తలారి పెద్దయ్య, ఆర్ఎస్ఐ గఫార్ మర్యాదపూర్వకంగా సోమర రామకృష్ణను కలిసి పరేడ్‌కు హాజరు కావాలని ఆహ్వాన పత్రం అందజేశారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, నైపుణ్యం, సమన్వయం, దేశభక్తిని ప్రతిబింబించేలా నిర్వహించే కవాతు కార్యక్రమానికి తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందని సోమర రామకృష్ణ అన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

# పిఎంఎవై పథకం ద్వారా సొంతింటి కల సాకారం

## - "ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ "




**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం చేసేందుకు పిఎంఏవై పథకం కింద131 కోట్ల నిధులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న టిడ్కో గృహాల సముదాయాన్ని గురువారం ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ లాంచనంగా ప్రారంభించారు.మన ఇల్లు-మన గౌరవం అను కార్యక్రమం ద్వారా సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని మన్నారపోలురు గ్రామ సమీపంలో నిర్మించిన టిడ్కో గృహాలను185 లబ్ధిదారులకు గృహాల ప్రవేశాలకు అవకాశం కల్పించి పేదవారి కల నెరవేర్చారు.గత 25 ఏళ్లుగా సొంత ఇల్లు లేక అద్దె గృహాలలో కాలం గడిపిన పేద కుటుంబీకులందరూ సొంత ఇంటి యజమానులు కావడంతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేదలు ఎదురు చూసిన సొంత ఇల్లు గృహ సముదాయాలకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి గృహాలు ప్రారంభించడానికి నాకు దక్కిన ఈ ప్రతి పేదవాడు నాపై నమ్మిక ఉంచి నన్ను గెలిపించిన రోజును గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు సొంత ఇల్లు లేదనే బాధపడకూడదని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రధాన ఆశయం అని తెలిపారు. లబ్ధిదారులు చెల్లించాల్సిన వాటా కింద 56,61,000/-రూపాయలు విలువగల నమూనా చెక్కును అధికారులతో కలిసి అందజేశారు. ఐదేళ్లలోపు నివేశ స్థలం,పక్కాగృహ నిర్మాణం ప్రతి పేదవాడికి అందేలా ప్రభుత్వం ముందుకు పోతుందని పేర్కొన్నారు.టి డ్కో గృహ సముదాయానికి అవసరమైన అని మౌలిక వసతులు కల్పించడం కూడా జరుగుతుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సాంకేతిక విద్యాశాఖ మంత్రి డాక్టర్ పరసా వెంకటరత్నం,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య,ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, టిట్కో,ప్రభుత్వ అధికారులు,పార్టీ నాయకులు,గృహాల లబ్ధిదారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీఆర్ఏల సమస్యల పై తాసిల్దార్‌కు వినతి

**- రూ.10,500 వేతనంతో కుటుంబ పోషణ కష్టంగా ఉంది**

**- పే స్కేల్ అమలు చేసి, అర్హులకు పదోన్నతులు కల్పించాలని వినతి**



**పెళ్లకూరు -సూర్య వాస్తవం :** రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ పెళ్లకూరు మండలానికి చెందిన వీఆర్ఏలు తహసీల్దార్ సి.హెచ్. హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు చెంగల్ రాయుడు ఆధ్వర్యంలో వీఆర్ఏలు ఈ వినతిని సమర్పించారు.ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు రెవెన్యూ శాఖలో వివిధ ప్రభుత్వ విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్నప్పటికీ ప్రస్తుతం రూ.10,500 వేతనంతోనే విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, కుటుంబ ఖర్చుల నేపథ్యంలో ఈ వేతనంతో జీవనం సాగించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని సెటిల్మెంట్ వీఆర్ఏలుగా నియమించాలని కోరారు. అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం పదోన్నతులు కల్పించాలని, మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో వయసుతో సంబంధం లేకుండా ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పనులతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వీఆర్ఏలు కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సహకరించాలని తహసీల్దార్‌ను కోరారు. వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ జన్మదినవేడుకలు

**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** సూళ్లూరుపేట జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్,నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ జన్మదిన వేడుకలు సూళ్లూరుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హోలీ క్రాస్ సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఉయ్యాల ప్రవీణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బస్టాండ్ ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యాల ప్రవీణ్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఉయ్యాల ప్రవీణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అభిమానం, ఆశీస్సులు తనకు మరింత బాధ్యతను అందిస్తున్నాయని,ప్రజలకు నిరంతరం సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.జనసేన నాయకులు శంకు సురేష్,ఆవుల రమణ,నారే భాస్కర్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కామిరెడ్డి కేశవరెడ్డి, సురేంద్ర,పుట్ట భాను ప్రకాష్, బాలు శెట్టి,తొప్పాని బాబు,వల్లూరు కిరణ్,బూదూరు నాగరాజు,తొండ సూర్య, తీపాలపూడి రమణ,సిరివేటి బద్రి,సిరివేటి రమణ,చిన్నా, కరికేటి కిరణ్, బన్నీ, సాగి హరి,ఈదర్ పవన్,చంద్రశేఖర్, వినోద్,తారే దిలీప్,తారే వెంకటేష్, మనోజ్, నాగేంద్ర, తిరుమల,బొల్లకాయల కిరణ్, గోపి,తాళ్ల రెడ్డిశ్రీనివాస్, శ్రీనాథ్, లిఖిత్,వీర మహిళలు మీంజూరు లత,నాగరాణి, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.










## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు దిశా విభాగం సహకారంతో గురువారం నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్ కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేట లోని జెడ్.పి. గర్ల్స్ హైస్కూల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె.బాలాజి మాట్లాడుతూ,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు,ఎలా వ్యాపించదు,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక?షణాలు,అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్,క్షయ వ్యాధి సంబందం గూర్చి,సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు,ఏ.పి.శాక్స్ యాప్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ,మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.మార్తా వరకుమారి, ఉపాధ్యాయులు పి.మధుబాబు,ఎ.రాజశ్రీ, ఓ.ఆర్.డబ్ల్యూలు యమ్.సాయి లక్ష్మి, పి.ధనలక్ష్మి, ఎ.యన్.యమ్ జి.శ్రీలత, పి.ఇ లు మరియు 60 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.తదుపరి యన్.బి.కె.ఆర్ కాలనీ ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో 60 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 12 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ జి.శ్రీలత ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

## ప్లాస్టిక్‌కు బదులు వంట సామగ్రి

**- స్వచ్ఛ రథం వాహనం ద్వారా కార్యక్రమం ప్రారంభించిన ఎంపీడీవో డాక్టర్ సిహెచ్. వేణయ్య**




**పెళ్లకూరు- సూర్య వాస్తవం :**పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యత కల్పిస్తూ ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు పెళ్లకూరు మండలంలో స్వచ్ఛ రథం వాహనం ద్వారా కార్యక్రమం ప్రారంభించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) డాక్టర్ సిహెచ్. వేణయ్య గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఇళ్లలోని పాత ప్లాస్టిక్ సామగ్రిని స్వచ్ఛ రథానికి అందజేస్తే, వాటి పరిమాణం, రకాన్ని బట్టి నిర్ణయించిన విలువకు అనుగుణంగా ఇంటికి అవసరమైన వంట సామగ్రిని అందజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడంతో పాటు ప్రజలకు ఉపయోగకరమైన వస్తువులు అందించడం ద్వారా పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీవో డాక్టర్ సిహెచ్. వేణయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా స్వచ్ఛ రథానికి అందించాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇళ్లలో పేరుకుపోయిన పాత ప్లాస్టిక్ సామగ్రిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడమే స్వచ్ఛ రథం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.

## పోషకాహార లోపాన్ని అధిగమిస్తే అనేక వ్యాధులు దూరం..."సి డి పి ఓ జ్యోతి కిరణ్"





**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** పోషకాహార లోపాలను అధికమిస్తే పిల్లలలో సంభవించే అనేక వ్యాధులు దూరం అవుతాయని సిడిపిఓ జ్యోతి కిరణ్ అన్నారు. గురువారం ఆమె సూళ్లూరుపేట ఏర్పాటుచేసిన పోషణ్ మాహ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరేళ్లలోపు చిన్నారుల్లో పోషకాహారం లోపిస్తే క్వాషీయార్కర్, మరాస్మస్,రికెట్స్,స్కర్వి, అనీమియా, బ్లైండ్నెస్ వంటి వ్యాధులు సోకకుండా, సమతుల ఆహారాన్ని పిల్లలకు అందించాలని సూచించారు. దినసరి ఆహారంలో ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్, కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహార పదార్థాలు సేవించాలని అన్నారు.అందుబాటులో ఉన్న ఆకుకూరలను గర్భిణీ, బాలింతలు దినసరి ఆహారంలో తీసుకోవాలని సూచించారు. పండ్లు, పాలు, ఆకుకూరలు, తృణధాన్యాలు, సమపాళ్లలో తీసుకుంటే పోషకాహార లోపాన్ని కట్టడి చేసే అవకాశం ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తయారుచేసిన బలవర్ధకమైన రకరకాల పిండి వంటలను ప్రదర్శి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ అరుణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యకర జీవితం గడపాలంటే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను దినసరి ఆహారంలో ఉండేలా చూసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి కిరణ్,టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ అరుణ, సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంకమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు , గర్భవతి, బాలింతలు పాల్గొన్నారు.

## జ్వరాల నివారణకు ఇంటింటా సర్వే

**- దోమల లార్వా గుర్తింపుపై ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి**

**- ఇంటింటా పర్యటించి జ్వర లక్షణాలపై ఆరా.. పరిసరాల పరిశీలన**

**- దిగువచావలి గ్రామంలో ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి పర్యటన**



**పెళ్లకూరు -సూర్య వాస్తవం :**జ్వరాల వ్యాప్తి నివారణలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే నిర్వహించారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం దిగువచావలి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది గురువారం ఇంటింటా పర్యటించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.సూళ్లూరుపేట ఆరోగ్యశాఖ డివిజన్ సబ్ యూనిట్ అధికారి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వేలో మేల్ వర్కర్ కె. శ్రీనివాసులు, ఏఎన్ఎం సీహెచ్. శుభాషిణి, ఎల్. శోభన, ఆశా కార్యకర్త ఎస్. నాగమ్మ పాల్గొన్నారు. గ్రామంలోని పలు ఇళ్లను సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారు ఉన్నారా అనే వివరాలను సేకరించారు.అదేవిధంగా ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు, దోమల లార్వా వృద్ధికి అనుకూల పరిస్థితులను పరిశీలించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. జ్వరం, ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు.వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులు సూచించారు. గ్రామాల్లో జ్వరాల పరిస్థితిపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖ చర్యలు చేపడుతోందని తెలిపారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**-గంజాయి,మత్తు పదార్థాలను నివారించాలి**

**-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:"ఎస్సై ఎం.శివ శంకర్ రావు"**

**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:**త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని నాయుడుపేట పట్టణ ఎస్ఐ ఎం.శివ శంకర్ రావు పిలుపు నిచ్చారు.ఆయన నాయుడుపేట పట్టణ సమీపంలోని చిగురుపాడు గ్రామాన్ని సందర్శించి ప్రజలకు పలు సూచనలు చేశారు.ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.ఎన్నికల సందర్భంగా విద్యార్థులు అల్లర్లకు పాల్పడితే వారి జీవితాలు నాశనం అవుతాయని తెలియజేశారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల వాడకంపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. గంజాయి, మత్తుపదార్థాల విక్రయాలు,సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారించాలని అన్నారు.గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు వారు పోలీసులకు సహకరించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు.



# సైలెంట్ అయిన రామాయణం!

భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం -రామాయణం-. నితీష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న దృశ్యకావ్యంపై అసాధారణ అంచనాలున్నాయి. దానికి తగ్గట్టే టీమ్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది. దీంతో సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో హైప్ క్రియేట్ చేసింది. అయితే కొన్ని రోజులుగా ఈ ప్రాజెక్ట్ నుంచి ఎలాంటి ప్రమోషన్ల హడావుడి లేకపోవడంతో మేకర్స్ పాటిస్తున్న మౌనంపై అభిమానుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చిత్రం గురించి చిన్న వార్త బయటకు వచ్చినా? అది సోషల్ మీడియాలో ట్రెండ్‌గా మారేది.అదే.. కానీ ప్రాజెక్ట్ ప్రారంభంలో కనిపించిన వేగం.. ప్రచార హడావుడి ఒక్కసారిగా మందగించడం ఆశ్చర్య పరుస్తోంది. దీంతో మేకర్స్ కావాలనే ప్రచారానికి దూరంగా ఉంటున్నారా? లేక తెరవెనుక ఏవైనా మార్పులు చేర్పులు జరుగుతున్నాయా? అనే చర్చలు ఫిలిం నగర్ వర్గాల్లో ఊపందుకున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం రాకింగ్ స్టార్ యష్ ప్రధాన పాత్రలో రిలీజ్ అయిన -టాక్సిక్- చిత్రం ఆశించిన రీతిలో ఫలితాన్ని అందుకో లేకపోవడం ఈ నిశ్శబ్దానికి ప్రధాన కారణమనే అనుమానం వ్యక్తమమవుతోంది. రామాయణ్- చిత్రంలో రావణాసురుడిలాంటి కీలకమైన పాత్ర పోషించిన యష్ మార్కెట్ గ్రాఫ్ ఈ చిత్రం ఫలితం తర్వాత ప్రచార వ్యూహాలపై ప్రతికూల ప్రభావం పడకూడదని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. -టాక్సిక్- ఫలి తాన్ని దృష్టిలో ఉంచుకుని చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని తగ్గించి రీ-సౌండింగ్ ప్లానింగ్‌లో పడిందని ప్రచారం సాగుతోంది. సినిమా విషయంలో చిన్న పొరపాటు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. పైగా రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించేటప్పుడు గ్రాఫిక్స్ , నటీనటుల రూపురేఖలు, స్క్రిప్ట్ డిజైనింగ్‌లో ఎంత జాగ్రత్తగా ఉండాలో గతంలో వచ్చిన కొన్ని సినిమాలు అనుభవపూర్వకంగా నేర్పాయి. అందువల్ల అనవసరమైన ప్రచార ఆర్భాటాల కంటే విజువల్ ఎఫెక్ట్స్‌ను పరిపూర్ణంగా సిద్ధం చేయడంపైనే చిత్ర బృందం పూర్తి దృష్టి సారించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌కు అత్యంత సమర్థవంతమైన ప్రమోషన్ వ్యూహం అవసరం. తొందరపడి ముందే ప్రచార చిత్రాలు లేదా టీజర్లు విడుదల చేసి ప్రతికూల టాక్ తెచ్చుకోవడం కంటే అవుట్‌పుట్ పూర్తిగా సిద్ధమయ్యాకే ప్రచార పర్వాన్ని వేగవంతం చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది.



## భారీ సెట్స్.. యువతరం ఆలోచన..

### కొత్త తరం సినిమాల లెక్క మారుతోందా?

భారీ సెట్స్.. భారీ బడ్జెట్.. గ్రాండ్ విజువల్స్.. ఇవన్నీ ఒకప్పుడు కమర్షియల్ సినిమాకు మెయిన్ ఎట్రాక్షన్స్ గాకనిపించేవి. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. సినిమా ఎంత భారీగా కనిపిస్తుందన్న దానితో పాటు.. ఆ కథ ఎంత సహజంగా అనిపిస్తుందనేదే కీలకంగా మారుతోంది. ముఖ్యంగా కొత్త తరం డైరెక్టర్లు పెద్ద కాన్వాస్‌పై తమ జనరేషన్‌కు దగ్గరగా ఉండే ఆలోచనలు, పాత్రలు, సమస్యలను చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. సిగ్మా కూడా ఇదే మారుతున్న ధోరణికి మరో ఎగ్జాంపుల్‌గా నిలుస్తుందనే డిస్కషన్ మొదలైంది. ఐక్యరాజ్యసమితిపై మళ్లీ ప్రశ్నలు హైస్ట్, యాక్షన్, అడ్వెంచర్ వంటి జానర్లు అంటే భారీ యాక్షన్ బ్లాక్స్, విదేశీ లొకేషన్స్, స్టైలిష్ క్యారెక్టర్స్ గుర్తొచ్చే పరిస్థితి ఉంది. అయితే కొత్త తరం డైరెక్టర్లు ఈ ఫార్ములాను పూర్తిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.




భారీ నేపథ్యాన్ని సృష్టించినప్పటికీ.. అందులోని క్యారెక్టర్లు మాత్రం ప్రేక్షకులకు చాలా దగ్గరగా కనిపించేలా కథను నిర్మిస్తు్తన్నారు. సాధారణ మనుషులు, వారి డెసిషన్స్, స్నేహాలు, ఆశలు, తప్పులు, వాటి నుంచి వచ్చే పరిణామాలను భారీ కథల్లో భాగం చేస్తున్నారు. దీంతో స్కేల్ ఎంత పెరిగినా కథలోని ఎమోషన్ మాత్రం దూరం కాకుండా ఉండే అవకాశం ఏర్పడుతోంది. ఇక యంగ్ డైరెక్టర్ల విషయంలో మరో ఆసక్తికరమైన మార్పు కనిపిస్తోంది. వారు తమకంటే ముందు తరాల ఆడియన్స్ అభిరుచులను మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా.. తమ వయసు, తమ అనుభవాలు, తమ చుట్టూ కనిపించే ప్రపంచాన్ని కథల్లోకి తీసుకొస్తున్నారు. అందుకే కథ చెప్పే విధానంలో వేగం, హ్యూమర్, మ్యూజిక్, స్టైలిష్ ట్రీట్‌మెంట్‌తో పాటు రిలేటబిలిటీకి కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. సిగ్మా విషయంలోనూ 24 ఏళ్ల జాసన్ సంజయ్ అనే యంగ్ డైరెక్టర్ దృష్టికోణం ఎలా తెరపై కనిపించబోతోందనేది ఆసక్తిని పెంచుతోంది.భారీ ప్రొడక్షన్ వాల్యూస్ కేవలం చూపించడానికి కాకుండా కథకు ఉపయోగపడేలా మారుతున్నాయి. కొత్త తరం డైరెక్టర్లు తీసుకొస్తున్న ఈ మార్పు ప్రేక్షకుల థియేట్రికల్ ఎక్స్‌పీ రియెన్స్ ను ఎంతవరకు మార్చుతుందో చూడాలి.

## ఎథ్నిక్ ఎలిగెన్స్‌కు నిర్వచనం..

### శ్రీలీల లేటెస్ట్ లుక్ ట్రెండ్!



టాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్, టాలెంటెడ్ బ్యూటీ శ్రీలీల తాజాగా షేర్ చేసిన బీచ్‌సైడ్ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. "రోజ్ క్వార్జ్ అవర్స్" పేరుతో ఆమె పంచుకున్న ఈ పిక్స్‌లో అచ్చం దేవకన్యలా మెరిసిపోతూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. సముద్రపు ఒడ్డున, సూర్యాస్తమయ వేళ సాంప్రదాయ చీరకట్టులో ఆమె ఇచ్చిన రాయల్ పోజులు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. కుర్రకారును కట్టిపడేస్తున్న ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ప్రస్తుతం టాలీవుడ్ హాట్ టాపిక్‌గా మారింది.రోజ్ క్వార్జ్ పింక్ సారీలో రాయల్ లుక్ : తాజా ఫోటోషూట్ కోసం శ్రీలీల షిమ్మరింగ్ పీచ్-రోజ్ పింక్ కలర్ ట్రెడిషనల్ ఎన్ సెంబుల్‌ను ఎంచుకుంది. తేలికపాటి రోజ్ క్వార్జ్ పింక్ జార్జెట్, ఆర్గాంజా చీరపై సిల్వర్ సీక్వెన్స్ ఎంబ్రాయిడరీ, అందమైన బార్డర్స్ ఈ డ్రెస్‌కు ప్రత్యేక ఆకర్షణ తెచ్చాయి. ఇక దీనికి తగ్గట్టుగా స్వీట్‌హార్ట్ నెక్‌లైన్ ఉన్న హెవీ ఎంబ్రాయిడరీ బ్లౌజ్ ధరించి, తలపై చీర కొంగును కప్పుకుని ఎంతో పద్ధతిగా, అందంగా కనిపించింద్. ట్రెడిషనల్ జ్యువెలరీ అండ్ మేకప్ డీటైల్స్ : ఈ ఎథ్నిక్ లుక్‌ను మరింత హైలైట్ చేస్తూ శ్రీలీల నుదుట మాంగ్ తిక్క, చెవులకు సున్నితమైన ఆభరణాలు ధరించింది. బీచీ గోల్డెన్ అవర్ లైటింగ్‌కు తగినట్లుగా సాఫ్ట్ మేకప్ టోన్స్ ఉపయోగించి తన సహజమైన అందాన్ని మరింత మెరిపించింది. ఇక గాలికి ఎగురుతున్న ఆ వస్త్రాలు, ఆమె చిరునవ్వు చూసేవారిని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఫ్యాన్స్ ఫిదా.. కామెంట్ల వర్షం: ఈ అద్భుతమైన పిక్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. శ్రీలీల అందాన్ని చూసి మురిసిపోయిన అభిమానులు "బ్యూటిఫుల్ మేమ్", "లుకింగ్ సో ప్రిట్టీ", "గ్రేస్‌ఫుల్లీ స్టన్నింగ్", "సన్‌షైన్ బ్యూటీ" అంటూ కామెంట్ బాక్స్‌ను పొగడ్తలతో నింపేస్తూ లైకులు కురిపిస్తున్నారు.ఇక అంతేకాక శ్రీలీల ఎన్నో భారీ ప్రాజెక్టులు నటించింది. వాటిలో 'రాబిన్‌హుడ్', 'జూనియర్', 'మాస్ జాతర'తో పాటు తమిళంలో 'పరాశక్తి', తెలుగులో 'ఉస్తాద్ భగత్ సింగ్', అలాగే ఏడాది కార్తీక్ ఆర్యన్ సరసన అనురాగ్ బాసు దర్శకత్వంలో రొమాంటిక్ మ్యూజికల్ చిత్రం తో బాలీవుడ్ లైను ఎంట్రీ ఇచ్చి పాన్-ఇండియా స్థాయిలో దూసుకుపోతోంది. తన అద్భుతమైన నటన, అంతులేని డ్యాన్స్ ట్యాలెంట్, క్లాసీ ఫ్యాషన్ సెన్స్‌తో కుర్రకారును ఏలుతున్న శ్రీలీల, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలతో అగ్రనాయికగా దూసుకెళ్లాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



## "నువ్వు సచిన్ అంత డబ్బు సంపాదించావా?"..

# స్టీవ్ వా ప్రశ్నకు రహానే అదిరిపోయే జవాబు!

ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ స్టీవ్ వా.. భారత మాజీ టెస్టు కెప్టెన్ అజింక్యా రహానేపై ప్రశంసల వర్షం కురిపించాడు. రహానే బ్యాటింగ్ శైలి తనకు క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్‌ను గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించాడు. ఇటీవల వీరిద్దరి మధ్య జరిగిన ఓ సంభాషణలో ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చోటుచేసుకున్నాయి. ఈ సంభాషణ చివర్లో డబ్బు గురించి స్టీవ్ వా అడిగిన ప్రశ్నకు రహానే ఇచ్చిన సమాధానం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.తాను చూసిన ఆటగాళ్లలో రహానే బ్యాటింగ్ టెక్నిక్ సచిన్‌కు చాలా దగ్గరగా ఉంటుందని స్టీవ్ వా అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా రహానే కాంపాక్ట్ టెక్నిక్, చిన్న బ్యాక్‌లిఫ్ట్, బ్యాలెన్స్, ప్రశాంతంగా క్రీజులో నిలబడే తీరు అచ్చం సచిన్‌ను తలపిస్తాయని వివరించాడు. ఈ సందర్భంగా.. "నువ్వు సచిన్‌ను ఆదర్శంగా తీసుకుని నీ ఆటను తీర్చిదిద్దుకున్నావా?" అని రహానేను స్టీవ్ వా అడిగాడు.దీనికి రహానే బదులిస్తూ, ముంబైలో పెరిగిన తనలాంటి ఎందరికో సచిన్ ఒక రోల్ మోడల్ అని అన్నాడు. చిన్నప్పుడు పెరట్లో క్రికెట్ ఆడేటప్పుడు సచిన్ బ్యాక్‌లిఫ్ట్, చేతిని ఉంచే విధానం, ఆయన ఆడే స్ట్రెయిట్ డ్రైవ్‌ను కాపీ చేసేవాడినని గుర్తుచేసుకున్నాడు. ఆ తర్వాత ఫస్ట్-క్లాస్, అంతర్జాతీయ క్రికెట్‌లో తన ఆరాధ్య దైవంతో



కలిసి ఆడే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపాడు.ఈ సంభాషణ సరదాగా సాగుతున్న క్రమంలో స్టీవ్ వా.. "మరి సచిన్ అంత డబ్బు సంపాదించావా?" అని రహానేను ప్రశ్నించాడు. ఈ ఊహించని ప్రశ్నకు రహానే ఏమాత్రం తడుముకోకుండా.. "బహుశా ఇప్పటి నుంచి సంపాదిస్తానేమో" అని చమత్కారంగా సమాధానమిచ్చాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రహానే.. ప్రస్తుతం యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌లో స్టీవ్ వాకు చెందిన 'ఆమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్' జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. గతంలోనూ పలు సందర్భాల్లో స్టీవ్ వా రహానే టెక్నిక్, ప్రశాంత స్వభావాన్ని మెచ్చుకున్నాడు. తాజాగా వీరిద్దరి మధ్య జరిగిన ఈ సరదా సంభాషణ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## తండ్రి పేరుతో వచ్చే ఒత్తిడిని పట్టించుకోను..

### నా ఆట నేను ఆడతా: సెహ్వాగ్ కుమారుడు

భారత క్రికెట్‌లో డాషింగ్ ఓపెనర్‌గా పేరొందిన వీరేంద్ర సెహ్వాగ్ వారసుడు ఇప్పుడు మైదానంలోకి అడుగుపెట్టాడు. తండ్రి వారసత్వాన్ని అంది పుచ్చుకుంటూ ఆయన పెద్ద కుమారుడు 18 ఏళ్ల ఆర్యవీర్ సెహ్వాగ్ క్రికెట్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఇటీవలే భారత అండర్-19 జట్టు తరఫున ఆస్ట్రేలియాతో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో ఆర్యవీర్ అరంగేట్రం చేశాడు. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడి 28, 47, 34 పరుగులు సాధించాడు. అంతకుముందు ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోనూ వెస్ట్ ఢిల్లీ లయన్స్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు.ఈ సందర్భంగా ఓ క్రీడా ఛానెల్‌తో మాట్లాడిన ఆర్యవీర్, తన ప్రదర్శనపై కొంత నిరాశ వ్యక్తం చేశాడు. "మూడు మ్యాచ్‌లలోనూ మంచి ఆరంభాలు లభించినా, వాటిని భారీ స్కోర్లుగా మలచలేకపోయాను. చివరి గేమ్‌లో కూడా కుదురుకున్నాక సిక్స్ కొట్టే ప్రయత్నంలో ఔటయ్యాను. ఇది నన్ను నిరాశపరిచింది. క్రికెట్‌లో పేరు సంపాదించాలంటే భారీ పరుగులు చేయడం చాలా ముఖ్యం. ఇన్నింగ్స్‌ను దశల వారీగా విభజించుకుని ముందుకు సాగాలని నేర్చుకున్నాను" అని తెలిపాడు.



ప్రఖ్యాత ఇంటిపేరుతో వచ్చే ఒత్తిడి గురించి మాట్లాడుతూ.. ఆర్యవీర్ ఎంతో పరిణతితో సమాధానమిచ్చాడు. "నా ఇంటిపేరు, మా నాన్న సాధించిన విజయాల గురించి నేను ఎంతో గర్వపడతాను. ఆయన పేరు వల్ల నాపై ఎలాంటి ఒత్తిడి, భారం లేదు. ప్రశంసలు, విమర్శలను పట్టించుకోకుండా నా ఆటపై, నా ప్రక్రియపై మాత్రమే దృష్టి పెట్టేలా మైండ్‌సెట్ క్రియేట్ చేసు కుంటున్నాను.



## రోహిత్‌తో నా బంధం ప్రత్యేకం..

### పనిచేసిన కెప్టెన్లందరిదీ ఒకే మాట: గౌతమ్ గంభీర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. సీనియర్ ఆటగాడు, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో తనకున్న బంధంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తమ మధ్య ఉన్నది కేవలం కెప్టెన్-కోచ్ సంబంధం మాత్రమే కాదని, అంతకు మించిన బలమైన అవగాహన ఉందని స్పష్టం చేశాడు. ఆదివారం నుంచి తిరువనంతపురంలో వెస్టిండీస్‌తో ప్రారంభం కానున్న వన్డే సిరీస్ నేపథ్యంలో గంభీర్ జియోస్టార్‌తో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు."రోహిత్‌తో నా బంధం ఈనాటిది కాదు. అతను జట్టులోకి వచ్చినప్పుడు నేను సీనియర్ ఆటగాడిని. అప్పటి నుంచే మా మధ్య మంచి సంబంధం ఉంది. ఒకరి ఆలోచనా విధానం మరొకరికి బాగా తెలుసు. ఇది మైదానంలో మా పనిని చాలా సులువు చేస్తుంది. కొన్నిసార్లు నా ఆలోచన, కెప్టెన్ ఆలోచన వేర్వేరుగా ఉండొచ్చు. కానీ, అంతిమంగా జట్టు ప్రయోజనాలే ముఖ్యమని ఇద్దరం నమ్ముతాం. అదే జరిగితే అంతకంటే మంచి విషయం మరొకటి ఉండదు" అని గంభీర్ వివరించాడు.2024 జులైలో తాను హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పనిచేసిన నలుగురు కెప్టెన్లను గంభీర్ ప్రశంసించాడు. "నేను రోహిత్, సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్‌తో కలిసి పనిచేశాను. ఈ నలుగురిలో నేను గమనించిన ముఖ్యమైన విషయం 'జట్టుకే తొలి ప్రాధాన్యం' ఇవ్వడం. తమకంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని భావించే కెప్టెన్లతో పనిచేయడం నా అదృష్టం" అని అన్నాడు.కెప్టెన్ల గురించి గౌతీ విడివిడిగా మాట్లాడుతూ.. "శ్రేయస్‌లో నాయకత్వ లక్షణాలను నేను 2018లోనే గుర్తించాను. అప్పుడు ఢిల్లీ కెప్టెన్సీని అతనికి అప్పగించాను. ఇప్పుడు మళ్లీ అతనితో పనిచేసే అవకాశం వచ్చింది. ఇక, శుభ్‌మన్ గిల్ చాలా యువకుడు. ఇంగ్లండ్ లాంటి కఠినమైన పర్యటనలో ఐదు టెస్టులకు కెప్టెన్సీ ఇవ్వడమంటే, ఒకరిని లోతైన సముద్రంలోకి తోసేయడం లాంటిది. కానీ, గిల్ ఆ సవాలును అద్భుతంగా స్వీకరించి, ఈత కొట్టి బయటపడ్డాడు. రాబోయే సంవత్సరాల్లో అతనిలో అత్యుత్తమ ఆటను మనం చూస్తాం" అని గంభీర్ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఆలోచనలు, వ్యూహాలు మారొచ్చని, కానీ జట్టు పట్ల కెప్టెన్ల ఉద్దేశం సరిగ్గా ఉన్నంత కాలం సహాయక సిబ్బందికి పని సులువు అవుతుందని పేర్కొన్నాడు.

# లోపాలు లేని ఓటరు జాబితా రూపకల్పనలో బీఎల్ఓలదే కీలక పాత్ర

- ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షుణ్ణంగా అమలు చేయాలి
- దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం ఉండకూడదు
- జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:**లోపాలు లేని, పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ ఆఫీసర్ల (బీఎల్ఓ) పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బీఎల్ఓలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. గురువారం మదనపల్లె కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న యస్ఐఆర్-2026 ప్రక్రియపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న చేర్పులు, తొలగింపులు, మార్పులు తదితర అంశాలను ఆయన సమీక్షించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానాల ప్రకారం ప్రక్రియ కొనసాగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్న ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ కీలకం**

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అందిన ఫారం-6, ఫారం-7, ఫారం-8, ఫారం-8ఏ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని అబ్జర్వర్ సూచించారు. ముఖ్యంగా ఓటరు పేర్ల తొలగింపు విషయంలో తగిన క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి, నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, వివరాల సవరణలకు సంబంధించిన దరఖాస్తులను కూడా నిశితంగా పరిశీలించాలన్నారు. జిల్లాలో సుమారు 100 దరఖాస్తులను సూపర్ చెక్ చేయాల్సి ఉన్న నేపథ్యంలో, సంబంధిత దరఖాస్తులపై బీఎల్ఓలు నిర్వహించిన క్షేత్రస్థాయి విచారణ, నమోదు చేసిన వివరాలు, తీసుకున్న చర్యలను ఆయన సమీక్షించారు. బీఎల్ఓలు తమ పరిధిలో అందిన దరఖాస్తులు, వాటిపై చేపట్టిన క్షేత్రస్థాయి విచారణ, తీసుకున్న చర్యలకు సంబంధించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని కె.వి.ఎన్. చక్రధర్ బాబు ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు, నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు. సమీక్ష సందర్భంగా జిల్లాలో యస్ఐఆర్ -2026 ప్రక్రియలో భాగంగా జరుగుతున్న పనితీరును పరిశీలించిన అనంతరం, ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటేష్, నియోజకవర్గ ఈఆర్ఓలు శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, మాధవ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, తాసిల్దార్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి






**కడప - సూర్య వాస్తవం :** స్త్రీ శక్తి పథకం అమలులో లోపాలు సరిదిద్దాలని, బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ ఐద్వా (మహిళా సంఘం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సావిత్రి గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. కడప ఆర్టీసీ డిఎంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం తర్వాత ప్రయాణికుల రద్దీ కనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాల్సిపోయి అందుకు విరుద్ధంగా రాష్ట్రవ్యాప్తంగా 900 బస్సులు తగ్గించడం చాలా దుర్మార్గమని తెలిపారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలకు స్త్రీ శక్తి పథకం కారణమైనట్లు ప్రచారం చేయడం చాలా అన్యాయమని తెలిపారు. అనేక ప్రాంతాలలో బస్ స్టాప్ లను తగ్గించడం, స్టాప్ వద్ద బస్సులు నిలపకపోవడం జరుగుతుందని, మహిళా ప్రయాణికుల పట్ల దురుసుగా అవమానకరంగా మాట్లాడడం కొనసాగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బస్ స్టాప్ లలో తప్పనిసరిగా బస్సులు నిలపాలని మహిళా ప్రయాణికులను గౌరవానికి భంగం కలగకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధంగా ఆర్టీసీ ఉన్నతాధికారులు డ్రైవర్లకు కండక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోరారు. బస్టాండ్లలో ఉచిత మరుగుదొడ్లు, మౌలిక సమస్యలు పరిష్కరించాలని, చంటి పిల్లలకు పాలు ఇచ్చే గది ఏర్పాటు చేయాలని బస్టాండులలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని తిను బండారాలు వాటర్ బాటిల్ అధిక రేట్లకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్లను ఆర్టీసీ డిఎం కి వివరించడం జరిగిందన్నారు. డిఎం సానుకూలంగా స్పందించి మీరు ఇచ్చిన వినతి పత్రం ఆర్టీసీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని పోయి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఐఎన్ సుబ్బమ్మ, ఎస్ ముంతాజ్ బేగం, జిల్లా నాయకురాలు జమీల, కామేశ్వరమ్మ, శంషాద్, విజయలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, మేరీ, బేబీ, లక్ష్మీదేవి, అమెజాన్ లతీప ప్రేమతో పాటు ఈ ధర్నాకు సంఘీ భావంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి మనోహర్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రామ్మోహన్ వెంకట సుబ్బయ్య శ్రీనివాసులు రెడ్డి చంద్రారెడ్డి గోపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి రవి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రఘు, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు "బెస్ట్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్" అవార్డు






**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:**కర్నూలు బి.క్యాంప్‌లోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ ఎస్ ఎస్ పి.ఓ.డా.ఎస్.నాగస్వామి నాయక్‌కు "బెస్ట్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు"లభించింది.రాయలసీమ యూనివర్సిటీ, కర్నూలు ఆధ్వర్యంలో 57వ ఎన్ ఎస్ ఎస్ డే వేడుకల్లో భాగంగా 2025--26 విద్యా సంవత్సరానికి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా సమాజ సేవ, యువతలో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ,సామాజిక అవగాహన కార్యక్రమాలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రోత్సాహం తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు డా. ఎస్.నాగస్వామి నాయక్‌కు ఈ పురస్కారం అందించారు.రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని 51 ఎన్ఎస్ఎస్ కేంద్రాల్లో పనిచేస్తున్న ప్రోగ్రామ్ ఆఫీసర్లలో డా.ఎస్.నాగస్వామి నాయక్‌కు "బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్"అవార్డు రావడం విశేషమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ అవార్డును ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. బి.కవిత,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.విజయ్ కుమార్ నాయుడు,వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీమతి వెంకట బసవ రావు చేతుల మీదుగా ప్రదానం చేశారు.డా. ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ,ఎన్ ఎస్ ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా భావం,సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని,ఈ అవార్డు మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రేరణనిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల స్టాఫ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు డా.ఎస్. నాగస్వామి నాయక్‌ను అభినందించారు.

## ఆదర్శ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నకుమార్









**రాయచోటి-సూర్య వాస్తవం:**నేటి భావి భారత యువతకు సామాజిక చైతన్యంతో పాటు దేశ సేవకు ప్రోత్స హించడమే ఎన్ఎస్ఎస్ ప్రాథమిక లక్ష్యమని భాధ్య ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్ అన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి మండల పరిధిలోని సుండుపల్లి రోడ్డు వైపు ఉన్న ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవా సంస్థ, రెండువిభాగముల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతిజ్ఞ పూని చదువుతో పాటుగా సమాజ శ్రేయస్సు కోసం వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వాలంటీర్లు సహాయ సహకారాలు అందిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాల్లో, ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకి ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ముజ్నబీన్ ఖానం బహుమతులను అందజేశారు, కార్యక్రమం లోఅధ్యాపకులు విద్యార్థు లు వాలంటీర్లు పాల్గొన్నారు.

## డైట్ రాయచోటిలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

- విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి
- ఇన్‌చార్జి డైట్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి







**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం:**విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సామాజిక బాధ్యతను పెంపొంది ంచుకోవాలని డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి కోరారు. గురువారం డైట్ రాయచోటిలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సహకార భావన, సామాజిక బాధ్యత వంటి విలువలు అలవడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విద్యతో పాటు సమాజ సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. వై. గిరిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థులను సమాజంతో అనుసంధానం చేస్తాయని తెలిపారు. స్థానిక సమస్యలను అవగాహన చేసుకుని, వాటి పరిష్కారానికి తమ వంతు సహకారం అందించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎన్ఎస్ఎస్ కీలకంగా పనిచేస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, అవగాహన మరియు సృజనాత్మక పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు

బ్రహ్మంగారిమఠం, సూర్య వాస్తవం సెప్టెంబర్ 24: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ఈ పోటీల్లో పెద్దరాజుపల్లి, శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల, పీసీ పల్లె ఉన్నత పాఠశాల, స్థానిక ఆర్‌సీఎం పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖకు చెందిన పుల్లయ్య, వెంకటేశ్వర్లు, ఓబుల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రకాంతం ఈశ్వరయ్య హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను చిన్న బహుమతులతో అభినందించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140

# చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

- ప్రతి పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ అమలు తప్పనిసరి
- గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- పాఠశాలల్లో మౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- విద్యార్థుల సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి
- బాలల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఉండవల్లి గాంధీబాబు




**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** పిల్లల రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, చిన్నారులపై ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, చల్లా మధుసూదన్ రావు పేర్కొన్నారు. పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో వివిధ శాఖల అధికారులతో పిల్లల రక్షణ, బాలల హక్కుల అమలుపై కమిషన్ సభ్యులు సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కేజీబీవీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రైవేట్ పాఠశాలలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాల యాజమాన్యం, అధికారులు చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలను తనిఖీ చేసే సమయంలో మరుగుదొడ్లు, పరిశుభ్రత, తాగునీరు, ప్లేగ్రౌండ్ వంటి మౌలిక వసతులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు తమ సమస్యలను తెలియజేసిన వెంటనే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. పరీక్షల్లో వైఫల్యంతో విద్యార్థులు తీవ్రంగా కుంగిపోకుండా ఉపాధ్యాయులు వారికి మనోధైర్యం కల్పించాలన్నారు. వైఫల్యాన్ని విజయానికి తొలి మెట్టుగా భావించి ముందుకు సాగేలా విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు.పర్యటనలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు స్లిప్పులు అందించి, పేర్లు వెల్లడించకుండా అక్కడి సమస్యలు, అవసరాలపై అభిప్రాయాలను సేకరించినట్లు కమిషన్ సభ్యులు తెలిపారు. ఈ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పిల్లలకు అవసరమైన రక్షణ, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసు కుంటామని చెప్పారు. పాఠశాలల్లో జరిగిన సంఘ టనలు పునరావృతం కాకుండా కమిషన్ స్థాయి లో గట్టి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.



**బాల్య వివాహాలను అరికట్టాలి**

జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వ యంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కమిషన్ సభ్యులు సూచించారు. బాలికలు చదువుపై దృష్టి సారించి, తొందరపాటు నిర్ణయాలతో భవిష్యత్తును నష్ట పోకూడదన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.చట్టప్రకారం 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహం చేయడం నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాల నివారణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా బేగం, డీసీపీఓ మంజునాథ్, సీడీపీఓలు, పోలీసు అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి...

- పశుగ్రాస కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం



**కణేకల్ - సూర్య వాస్తవం:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో పంటల పరిస్థితిని ఎప్పటి కప్పుడు అంచనా వేస్తూ రైతులకు అవసరమైన సూచనలు, సహకారం అందించాలని కణేకల్ ఎంపీడీవో విజయసింహారెడ్డి అధికారులను సూచించారు. గురువారం కణేకల్ ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ శాఖల క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల వారీగా పంటల పరిస్థితి, పశుగ్రాసం లభ్యత, భవిష్యత్తులో అవసరమయ్యే పశుగ్రాస నిల్వలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో గుర్తించి ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు మూడు, నాలుగు రకాల పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని, ఉద్యానవన పంటల్లో అను కూలమైన అంతర పంటల సాగుపై అవగాహన కల్పించాలని తెలిపారు. గడ్డి జొన్న విత్తనాలను విత్తనపు గుళికల రూపంలో సిద్ధం చేసి, సాగుకు అనుకూలం కాని భూముల్లోనూ పశుగ్రాసాన్ని పెంచేలా రైతులను చైతన్యపరచాలని సూచించారు.అలాగే ఖాళీగా ఉన్న బీడు, వాలుప్రాంతాల్లో అర్ధచంద్రాకారపు కట్టలను భూమి వాలుకు అడ్డంగా ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు నేలకోతను అరికట్టవచ్చని తెలిపారు. భూసంరక్షణ చర్యలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ శాఖల సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని, పశుగ్రాస కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సూచించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.డి. జగదీష్‌బాబు, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ లక్ష్మీ శైలజ, వెటర్నరీ డాక్టర్ మృదుల, డిప్యూటీ ఎంపీడీవో షాషావలి, ఏపీఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పదవీకాలం పూర్తి..

- ఎంపీ పీ,ఎంపీటీసీలకు సన్మానం చేసిన
- ఎంపీడీవో ప్రభాకర్ నాయక్



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి మండలం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మరియు ఎంపీటీసీల ఐదేళ్ల పదవీకాలం గు రువారంతో ముగియనుంది. 2020 సెప్టెంబర్ 25న కొలువుదీరిన పాల కవర్గానికి పదవీకాలం ముగియను న్న నేపథ్యంలో పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా గురు వారం మండల పరిషత్ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది ఎంపీపీ,ఎం పీటీసీలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఐదేళ్లపాటు మండల అభివృద్ధి,ప్రజా సమ స్యల పరిష్కారానికి వారు అందించి న సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..ఐదేళ్ల పదవీకాలంలో తనకు సహకరించిన అధికారులు, ప్రజాప్ర తినిధులు,మండల పరిషత్ సిబ్బం ది,గ్రామస్థులు,నాయకులు,కార్యక ర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గుత్తి మండల ప్రజలు తమను ఎన్నుకుని ప్రజలకు సేవ చేసే అవ కాశం కల్పించడం ఎంతో ఆనందం గా ఉందన్నారు.పదవీకాలంలో తన తో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎంపీటీసీలు మాట్లాడుతూ.. ఐదేళ్ల పాటు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కా రానికి తమవంతు కృషి చేశామ న్నారు.తమ పదవీకాలంలో సహక రించిన అధికారులు,సిబ్బంది,గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్ర జలు తమపై నమ్మకం ఉంచి సేవ చేసే అవకాశం కల్పించినందుకు ఎప్ప టికీ రుణపడి ఉంటామని పేర్కొన్నా రు.ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ మాట్లాడుతూ. ప్రజాప్రతినిధులు,అధికా రులు సమన్వయంతో పనిచేసిన ప్పుడే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమ వుతుందని అన్నారు. ఎంపీపీ, ఎంపీటీసీలు ఐదేళ్లపాటు అందించిన సహకారాన్ని అభినందించారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీ లను ఎంపీడీవోతో పాటు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## గంగమ్మ జాతరకు 5,000 వితరణ (ప్రభాకర చౌదరి)



**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలో లక్ష్మీ నరసింహ కాలనీలోని 4వార్డులోగల గంగమ్మతల్లి జాతరకు టిడిపి సీనియర్ నాయకులు గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చెర్మెన్ కె.ప్రభాకరచౌదరి. గురువారం 5,000 వేలు రూపాయలు కరూరు.ఆంజనేయులుకు వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు కె.బాబావలి, మాజీ మైనారిటీ అధ్యక్షులు కె.హుసేన్ పీరా, తదితరులుపాల్గొన్నారు.



## చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి

**చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా**
**వైద్యులు అందుబాటులో ఉండాలి.బాలల హక్కుల కమిషన్**

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే చిన్నారులకు మానవతా దృక్పథంతో మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు సూచించారు.గురువారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డులను వారు సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి చికిత్స, వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.ఆసుపత్రిలో అందుబాటులో లేని వైద్యం అవసరమైన వారిని మెరుగైన వైద్యం అందించే ఆసుపత్రులకు రెఫర్ చేయడంతో పాటు, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సహాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బలహీనంగా ఉన్న చిన్నారులకు పోషకాహారం అందిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ సాజిదా బేగం, ఉరవకొండ సీడీపీఓ శ్రీదేవి, డీసీపీఓ మంజునాథ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ బాలుడు ఎవరో తెలిస్తే చెప్పండి': పోలీసులు



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో ఈ బాలుడు బుధవారం రాత్రి 08.30 గంటలకు గుత్తి పట్టణం, కర్నూలు రోడ్డు నందు,చెర్లోపల్లి కాలనీలోనికి పోవు రాస్తాలో రాము సూపర్ మార్కెట్ పక్కన రోడ్డు వద్ద తిరుగుతూ, మానసిక స్థితి సరిగ్గా లేక, అనారోగ్యంతో తిరుగుతూ అక్కడ ఉన్న ప్రజలకు దొరికాడు. బాలుడు వివరాలు:పేరు విచారించుకోగా తాసీఫ్ అని, తండ్రి పేరు రఫీ అని, వయ స్సు సుమారు 10సం..కలిగిఉండి,శాదిఖన అని ఊరు పేరు తెలియచేయడంలేదు, ఒంటిపై తెల్లని అంగిలో సిమెంట్ కలర్ లైన్స్ కలిగి ఉండి, నేవీ బ్లూ నిక్కర కలిగి ఉండినాడు.కావున, బాలుడు ఆచూకి తెలిసిన యడల సమాచారము ఈ క్రింది ఫోన్ నంబర్స్ తెలియచేయగలరు.

1) గుత్తి ఇన్‌స్పెక్టర్ ఫోన్ .9346010582,
2) గుత్తి ఎస్ఐ ఫోన్ .9346917082.
3) ఖాదర్ బాషా, ఫోన్.9160207807.
4) వెల్ఫేర్ పర్సన్ , ఫోన్ .8074223009.

## జడ్పిటిసి లావునూరు శోభమధుసూదనరెడ్డిలకు ఘన సన్మానం



**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి మండలం జడ్పిటిసిగా 5 సంవత్సరాలు పదవీ కాలం ముగిసిన సందర్భంగా పామిడి మండల జడ్పిటిసి లావునూరు. శోభమధు సూదనరెడ్డిలకి గురువారం వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఘన సన్మానం చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు రామకృష్ణనాయక్, మాజీపట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, మాజీ సర్పంచులు దామోదరరెడ్డి, బద్రినాయక్, రమణా రెడ్డి, వెంకటరామిరెడ్డి, వీరాంజనేయులు సురేష్, శ్రీనివాసరావు, తదితర మిత్ర బృందం ఆయన శేఖర్, ముకుంద సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శోభ మధుసూదనరెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా నా పదవీకాలంలో సహ కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, పామిడి మండలానికి జడ్పిటిసిగా నాకు ప్రజా సేవలు అందించే అవకాశం కల్పించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు.

## 31 ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం

- వివిధ కేసుల్లో పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాల విక్రయానికి చర్యలు
- సెప్టెంబర్ 26న ఉదయం 10 గంటలకు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో వేలం
- ఆసక్తి ఉన్నవారు నిబంధనలు తెలుసుకుని పాల్గొనాలని సీఐ కౌలుట్లయ్య సూచన




**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి పోలీసుల ఆధీనంలో ఉన్న 31 మోటార్‌సైకిళ్లకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను నిబంధనల ప్రకారం వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 26వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురము త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న వ్యక్తులు నిర్ణీత సమయానికి పోలీస్ స్టేషన్‌కు హాజరై వేలం ప్రక్రియలో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు. వేలానికి సంబంధించిన వాహనాల వివరాలు, నిబంధనలు, ఇతర ప్రక్రియలను ముందుగా తెలుసుకుని పాల్గొనాలని సూచించారు. నిబంధనల మేరకు నిర్వహించే ఈ బహిరంగ వేలంలో ఆసక్తి ఉన్నవారు సకాలంలో హాజరై అవకాశం వినియోగించుకోవాలని పోలీసులు కోరారు.

# చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందించాలి

**- అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్లు, పాలు, బాలామృతం సక్రమంగా పంపిణీ చేయాలి**
**- తక్కువ బరువు, ఎదుగుదల లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ**
**- బాలల హక్కులకమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీబాబు**



**అనంతపురం - సూర్య వాస్తవం :** అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీబాబు సూచించారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా అనంతపురం పట్టణంలోని కృపానందనగర్-2 అంగన్వాడీ కేంద్రాన్ని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సౌకర్యాలను పరిశీలించారు. గుడ్లు, పాలు, బాలామృతం, బియ్యం, కందిపప్పు, నూనె తదితర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలని సిబ్బందికి సూచించారు. తక్కువ బరువు ఉన్న పిల్లలు, ఎదుగుదల లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడంతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందేలా చూడాలని ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలు, మహిళలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని హాజరు పట్టిక, ఇతర రిజిస్టర్లను పరిశీలించి పలు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన కమిషన్ సభ్యులు వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా బేగం, సీడీపీఓ శ్రీదేవి, డీసీపీఓ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల రక్షణే ధ్యేయం.. 'శక్తి' యాప్‌తో అభయం...!

**- పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు**
**- సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తతపై సూచనలు**
**- ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా శక్తి బృందాలు**





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా శక్తి బృందాలు మహిళలు, విద్యార్థినులు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు ఎదుర్కొనే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్ డీపీలు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, అపరిచితులతో ఫొటోలు, సెల్ఫీల విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఫొటోలను మార్ఫింగ్ చేయడం, బ్లాక్‌మెయిలింగ్, ఇతర సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**'శక్తి' యాప్‌తో తక్షణ రక్షణ**

ఆపద సమయంలో 'శక్తి' యాప్ ద్వారా అందుబాటులో ఉన్న భద్రతా సదుపాయాలను ఎలా వినియోగించుకోవాలో శక్తి బృందాలు ప్రయోగాత్మకంగా వివరించాయి. అత్యవసర పరిస్థితుల్లో 100/112, చిన్నారుల కోసం 1098, మహిళల కోసం 181 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థినులకు స్వీయ రక్షణ మెళకువలను ప్రదర్శించి చూపించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. నకిలీ బ్యాంకు కాల్స్, ఏటీఎం మోసాలు, ఓటీపీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అప్రమత్తతే రక్షణ.. మహిళలు, చిన్నారుల భద్రతకు 'శక్తి' బృందాలు అండగా నిలుస్తున్నాయని పోలీసులు తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్‌గా ఎస్.సబిత్ బాధ్యతల స్వీకరణ

**కనేకల్ - సూర్య వాస్తవం:** కనేకల్ నూతన సబ్‌రిజిస్ట్రార్‌గా ఎస్.సబిత్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా కేంద్ర కార్యాలయం నుంచి బదిలీపై వచ్చిన ఆయన కనేకల్ సబ్‌రిజిస్ట్రార్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను పారదర్శకంగా, సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని నూతన సబ్‌రిజిస్ట్రార్ సబిత్ తెలిపారు. ప్రజలు అవసరమైన ధ్రువపత్రాలతో కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

**- తక్షణమే నోసనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలి**
**- పదోన్నతి వెంటనే కల్పించాలి**



**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పామిడి మండల పరిధిలో పనిచేస్తున్న స్వర్ణ గ్రామ--స్వర్ణ వార్డు ఉద్యోగుల ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పామిడి మండలంలోని సచివాలయ ఉద్యోగులు గురువారం పామిడి తహసీల్దార్ షర్మిల, డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులుకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగుల న్యాయబద్ధమైన 8 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు సెప్టెంబర్ 23లోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ఐక్యవేదిక నిర్ణయం మేరకు ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ఉన్న సచివాల ఉద్యోగులందరూ పాల్గొన్నారు.